Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 107 | హైదరాబాద్ | ఆదివారం 8 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ముందుగానే మండుతున్నాయ్!

ఏప్రిల్‌లో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఇప్పుడే...

రాష్ట్రంలో పలుచోట్ల 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం

**హైదరాబాద్, మార్చి 7 (ప్రజాతీర్పు):**

రాష్ట్రంలో వాతావరణం నడివేసవిని తలపిస్తోంది. సీజన్ ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగతలు నమోదు కావాల్సి ఉండగా.. చాలాచోట్ల సాధారణం కంటే సుమారు 4 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. అధిక ఉష్ణోగ్రతలకు తోడు పొడి వాతావరణం, ఆకాశం నిర్మలంగా ఉండటం, మేఘాలు లేకపోవడం, గాలిలో తేమశాతం తగ్గడంతో వేడిమి అధికంగా ఉంది. ఉక్కపోత కూడా ఎక్కువగా ఉంటోంది. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేశాయి. ఈ సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ మధ్యలో ఉండాలి. కానీ 40 డిగ్రీలకు పైబడి నమోదవుతుండటం ముమ్మందు పరిస్థితిపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా ఏప్రిల్‌లో నమోదు

- మిగతా 2వ పేజీలో




# గణపతీ.. లొంగిపోండి

## మీ రక్షణ బాధ్యత నాది.. హింసతో ఏ సమస్యా పరిష్కారం కాదు

### 130మంది మావోయిస్టుల లొంగుబాటు సందర్భంగా సీఎం

ఎవరి ప్రాణం పోవద్దన్నదే ప్రభుత్వ విధానం

మావోయిస్టుల్లో గణపతి సహా ఏడుగురు తెలంగాణ వాళ్లు మిగిలారు

అవకాశం మేర నగదు పురస్కారాలు

ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం ఇస్తాం

మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య భద్రత కార్డు అందిస్తాం

కేసుల ఎత్తివేతపై కమిటీ వేస్తాం

**హైదరాబాద్, మార్చి 7 (ప్రజాతీర్పు):**

'గణపతి.. ఆయుధాలు అప్పగించి లొంగిపోండి. తెలంగాణ ప్రభుత్వం మీ ప్రాణానికి రక్షణ కల్పిస్తుంది. మీ ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటుంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మావోయిస్టు అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి సహా తెలంగాణ ప్రాంతం నుంచి అజ్ఞాతంలో ఉన్న ఏడుగురు జనజీవన ప్రవంతిలోకి రావాలని సీఎం సూచించారు. హింసతో ఏ సమస్యా పరిష్కారం కాదని.. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ మార్గంలోనే తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని సీఎం స్పష్టం చేశారు. సాయుధ బలగాలైనా, మావోయిస్టులైనా దేశ పౌరులేనని.. ఎవరి ప్రాణానికీ నష్టం జరగొద్దన్నదే తమ ప్రభుత్వ విధానమన్నారు. తెలంగాణ గడ్డపై హింసకు తావులేదని చెప్పారు. మావోయిస్టు

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రపతి ముర్మును అవమానించడం సిగ్గుచేటు

బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులూ అతిక్రమించింది

ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

న్యూఢిల్లీ / సిలిగురి / కోల్‌కతా: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అవమానించడం నిజంగా సిగ్గుచేటు అని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. గతంలో ఇలాంటి పరిణామం ఇప్పుడూ జరగలేదని చెప్పారు. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హద్దులూ దాటేసిందని ధ్వజమెత్తారు. బెంగాల్‌లో రాష్ట్రపతి

- మిగతా 2వ పేజీలో



## నేపాల్‌లో నవతరం.. విజయ దుందుభి

ఓలీని ఓడించిన జెన్ జీ నేత బాలేంద్ర

35 ఏళ్ల ర్యాపర్ ప్రభంజనం

కాఠ్‌మాండూ: నాలుగుసార్లు నేపాల్ ప్రధానిగా పనిచేసిన కె.పి.శర్మ ఓలీ.. నవతరం నాయకుడు, రాప్ కళాకారుడు అయిన బాలేంద్ర షా చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఝాపా-5 నియోజకవర్గంలో ఓలీని రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్పీ) అభ్యర్థి బాలేంద్ర 50 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 35 సంవత్సరాల బాలేంద్ర మొత్తం 68,348 ఓట్లు దక్కించుకోగా ఆయన ప్రత్యర్థి అయిన 74 ఏళ్ల మాజీ ప్రధాని ఓలీ కేవలం 18,734 ఓట్లు సాధించగలిగారు. 2022లో ఆవిర్భవించిన ఆర్ఎస్పీ ఇప్పటి వరకూ సుస్థిర ప్రాబల్యం కలిగిన పార్టీలను

- మిగతా 2వ పేజీలో

## మహిళల రక్షణ.. సామాజిక బాధ్యత





మగవారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి

అమ్మాయిలపై నిందలు వేయడాన్ని మానుకోవాలి

'స్టాండ్ విత్ హర్' ప్రారంభంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ సిటీ, మార్చి 7 (ప్రజాతీర్పు):**

మహిళలు ధైర్యంగా తమ పనులు చేసుకునేందుకు రక్షణగా చట్టాలు చేస్తేనో, పోలీసులు పహారా కాస్తేనో సరిపోదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళల రక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. మహిళల రక్షణ కోసం మగవారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని సూచించారు. సహాయంగా నిలివారికే గౌరవం, మర్యాద ఉంటాయన్నారు. శనివారం తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్

- మిగతా 2వ పేజీలో



## గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణ

వాటిపై దాడి చేయబోం.. అక్కడ్నుంచి జరిగితే ఊరుకోబోం

టెహ్రాన్ లొంగిపోయిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎద్దేవా

టెహ్రాన్, బీరుట్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బాంబుల వర్షం

దుబాయ్ విమానాశ్రయంపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడి

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధజ్వాలలు

2లో



## సీఎస్‌గా జయేశ్? లేదా వికాస్?

వీరిద్దరి మధ్యనే గట్టి పోటీ

మొత్తం 8మంది ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు

ఈనెల 31న ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ

ఎన్నికలప్పుడు ప్రభుత్వ పథకాలను వేగంగా ముందుకు తీసుకెళ్లే వారికి ప్రాధాన్యత

**హైదరాబాద్, మార్చి 7 (ప్రజాతీర్పు):**

ప్రభుత్వంలో కీలకమైన ప్రధాన కార్యదర్శి (సీఎస్) పదవి ఎవరిని వరించనుందన్న అంశం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది, ఈనెల 31న సీఎస్‌గా కె.రామకృష్ణారావు

- మిగతా 2వ పేజీలో

## చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి



బీఆర్ఎస్ నేత కేటీఆర్

చందానగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం

40 మంది మహిళలకు పురస్కారాలు

చందానగర్: చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, ఆర్థిక స్వావలంబన సాధనే లక్ష్యంగా ఆడబిడ్డలు కష్టపడాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం చందానగర్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కేటీఆర్, మాజీ మంత్రులు

- మిగతా 2వ పేజీలో

## చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పలువురు మాజీ కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో పురుషాధిక్యత అడుగడుగునా ఉందన్నారు. రాజకీయాలు కూడా దానికి అతీతం కాదన్నారు. పోటీ ప్రపంచంలో మహిళలు నిలదొక్కుకోవాలంటే రెట్టింపు ప్రయత్నం చేయక తప్పదన్నారు. అమ్మాయిలు తమ కాళ్ల మీద తాము నిలబడి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనకు కూడా కూతురు ఉందని గుర్తు చేస్తూ, యువతకు ఆయన కీలక సూచనలు చేశారు. ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడకుండా, సొంతంగా ఉద్యోగం లేదా వ్యాపారం చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచే స్థాయికి ఎదిగినప్పుడే సమాజంలో గౌరవం, గుర్తింపుతో పాటు మహిళలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా రిజర్వేషన్లు అమలులోకి రానున్న నేపథ్యంలో విద్యావంతులు, సామాజిక స్థితిగతులపై అవగాహన ఉన్న మహిళలు రాజకీయాల్లోకి రావాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల్లోజి 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని, భవిష్యత్తులోనూ మహిళా సంక్షేమం కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం సబితారెడ్డి, సునీతారెడ్డిలు మాట్లాడుతూ మహిళలకోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. మహిళలకు భద్రత, రక్షణ కావాలంటే కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాజానికి విశేష సేవలు అందించిన వివిధ రంగాలకు చెందిన సుమారు 40 మంది మహిళలకు పురస్కారాలు అందజేశారు.

## ముందుగానే మండుతున్నాయ్!

(మొదటి పేజీ తరువాయి)

కావాల్సిన ఉష్ణోగ్రతలు ఇప్పుడే నమోదవుతుండటం కలవరపెడుతోంది. శనివారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత మహబూబ్‌నగర్‌లో 40.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. నల్లగొండ మినహా అన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యధికంగా మహబూబ్‌నగర్‌లో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 3.9 డిగ్రీలు అధికంగా నమోదు కాగా... ఆదిలాబాద్‌లో 2.8, భద్రాచలంలో 2.7, హనుమకొండలో 2.1 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న రెండ్రోజుల పాటు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ అధికారులు చెబుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణ స్థితిలోనే నమోదవుతున్నాయి. దీంతో సాయంత్రానికి వాతావరణం చల్లబడటంతో ఉక్కపోత నుంచి ఉపశమనం లభిస్తోంది. శనివారం ఒడిశా పరిసర ప్రాంతంలో ఉపరితల చక్రవాత ఆవర్తనం ఏర్పడింది. ఇది తెలంగాణ, అంతర్గత కర్ణాటక మీదుగా కర్ణాటక తీరం వరకు సముద్రమట్టం నుంచి సగటున 0.9 కి.మీ. ఎత్తు వరకు కొనసాగుతోంది. వచ్చేవారం చివర్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు నమోదు కావొచ్చని వాతావరణ శాఖ చెప్పింది.

## మహిళల రక్షణ.. సామాజిక బాధ్యత?

(మొదటి పేజీ తరువాయి)

జేఎన్‌టీయూ క్యాంపస్ ఆడిటోరియంలో నిర్వహించిన 'స్టాండ్ విత్ హర్' క్యాంపెయిన్‌ను సీఎం ప్రారంభించారు. క్యాంపెయిన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటున్న సందర్భంలో కేవలం కార్యక్రమాల నిర్వహణతోనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. కాలేజీలు, కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు వంటి ప్రదేశాల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. "మహిళను శక్తితో పోల్చుతాం. కుటుంబ గౌరవంగా భావిస్తాం. అలాంటిది మహిళలు నిత్యం అభద్రతా భావంతో బయటికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండకూడదు. ఈ దుస్థితిని నివారించేలా మనల్ని మనం సవరించుకోవాల్సిన సమయం వచ్చింది" అని సీఎం అన్నారు. ఆడపిల్లలను ఎవరైనా ఇబ్బందికి గురిచేసినప్పుడు నిలబడి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని యువతకు సూచించారు. వేధింపులను చూసీ చూడనట్టు ఉండటం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. సొంత కుటుంబ సభ్యులకు వేధింపులు ఎదురైతే ఎలా స్పందిస్తామో.. ఇతర ఆడపిల్లల విషయంలోనూ అదేవిధంగా ఆలోచించాలన్నారు.

### మహిళ సారథ్యంలోని పార్టీయే..

ఒక మహిళ సారథ్యంలో ఉన్న పార్టీ ఇప్పుడు తెలంగాణలో ప్రభుత్వాన్ని నడుపుతోందని సీఎం రేవంత్ తెలిపారు. దేశ స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా మహిళలకు కీలక పదవులు, బాధ్యతలు కట్టబెట్టిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ, లోక్‌సభ స్పీకర్‌గా మీరాకుమార్‌లే కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ శాఖలోని కీలక విభాగాలకు, ప్రభుత్వంలోని ముఖ్యమైన శాఖలకు మహిళలే అధికారులుగా ఉన్నారని, ఆడబిడ్డలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతమైతేనే ఆ రాష్ట్రం, దేశం పురోగతి సాధించినట్టుగా భావించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఓవైపు మహిళా భద్రతకు ప్రాధాన్యం ఇస్తూనే, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళ కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను అంతర్జాతీయంగా విక్రయించేలా అమెజాన్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రానికి ఆడబిడ్డనే స్ఫూర్తిగా ఉండాలని 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్నట్లు చెప్పారు.

### మహిళల ముందడుగే కీలకం..

తెలంగాణ రైజింగ్‌లో మహిళల ముందడుగే కీలకమని, మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంతోనే రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మహిళలకు సముచిత అవకాశాలున్నాయి. ఇంకా ధైర్యంగా రాణించాలంటే రక్షణ ఉండాలి. ఎవరైనా వాళ్లకు ఇబ్బంది కలిగించినప్పుడు నిలబడి ప్రశ్నించేతత్వం తెచ్చుకోవాలి. మాకెందుకులే అని చూసీ చూడనట్లుగా ఉండడం ఒక రకంగా నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుంది. ఫిజికల్ క్రైమ్ కంటే సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ పెరిగిపోయాయి. ఆడపిల్లలను వేధించడానికి టెక్నాలజీని కూడా ఎక్కువ వినియోగిస్తున్నారు. డీప్ ఫేక్ వీడియోలను తయారు చేస్తున్నారు. వీటన్నింటినీ ప్రభుత్వం నియంత్రించడానికి సైబర్ క్రైమ్ విభాగం పూర్తిస్థాయిలో పని చేస్తుంది" అని సీఎం అన్నారు. ఏదైనా జరిగినప్పుడు అమ్మాయిదే తప్పు.. అని నిందలు వేసే చెడు సంప్రదాయాన్ని వదులుకోవాలన్నారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం 'స్టాండ్ విత్ హర్' అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలవాలని సూచించారు. 'స్టాండ్ విత్ హర్' బ్రాండ్ అంబాసిడర్, సినీ హీరో సాయిదుర్గా తేజ్ మాట్లాడుతూ.. ప్రతి మహిళలో తమ తల్లిని చూసుకొని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, మహిళా భద్రతా విభాగం అడిషనల్ డీజీ చారుసిన్హా, సైబర్ సెక్యూరిటీ విభాగం డీజీ షికాగోయల్, ఉమెన్ సేఫ్టీ అడిషనల్ డీజీ స్వాతిలక్రా, హైదరాబాద్ సీపీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ముర్మును అవమానించడం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్న సంథాల్ సదస్సు వేదికను రాష్ట్ర ప్రభుత్వం హఠాత్తుగా మార్చేసింది. ఈ విషయాన్ని ద్రౌపదీ ముర్ము తప్పుపట్టారు. తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. అలాగే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మంత్రివర్గ సభ్యులు కూడా తన పర్యటన సందర్భంగా హాజరు కాకపోవడాన్ని ముర్ము ఆక్షేపించారు. ఈ పరిణామాలపై మోదీ శనివారం 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రపతి పదవి రాజకీయాలకు అతీతం అని గుర్తుచేశారు. ఆ పదవికి ఉన్న ప్రతిష్టను ఎల్లప్పుడూ గౌరవించాలన్నారు. బెంగాల్ ప్రభుత్వ చర్యతో ప్రజాస్వామ్యవాదులు, గిరిజనుల మనోభావాలు గాయపడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజన మహిళ అయిన ద్రౌపదీ ముర్ము ఆవేదన విని దేశ ప్రజల హృదయాలు బాధతో నిండిపోయాయని పేర్కొన్నారు. రాష్ట్రపతిని కించపర్చారని, దీనికి బెంగాల్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని మోదీ తేలి?చచెప్పారు. బెంగాల్ ప్రభుత్వానికి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఇకనైనా సద్బుద్ధి కలుగుతుందని ఆశిస్తున్నట్లు స్పష్టంచేశారు. సంథాల్ సంస్కృతిపై జరిగిన గొప్ప సదస్సును బెంగాల్ సర్కార్ తేలిగ్గా తీసుకోవడం దురదృష్టకరమని ప్రధానమంత్రి వెల్లడించారు.

### రాష్ట్రపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తారా?: మమత

బీజేపీ సలహా మేరకే రాష్ట్రపతి ముర్ము నడుచుకుంటున్నారని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విమర్శించారు. మణిపూర్, చత్తీస్‌గఢ్‌లో గిరిజనులపై దాడులు జరిగితే ముర్ము ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బెంగాల్‌లో గిరిజనుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని రాష్ట్రపతి ఆరోపించడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తారా? అంటూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రపతి పట్ల తమకు ఎనలేని గౌరవం ఉందన్నారు. ముర్ము పాల్గొన్న సదస్సు వేదికను మార్చేసిన సంగతి తనకు తెలీదని మమత చెప్పారు. ఆ సదస్సును ఎవరు నిర్వహించారో, ఎవరు నిధులిచ్చారో తెలియదని అన్నారు. రాష్ట్రపతి ఏడాదికి ఒకసారి బెంగాల్‌కు వస్తే తాను స్వాగతిస్తానని పేర్కొన్నారు. కానీ, తరచుగా వస్తూ ఉంటూ ప్రతిసారీ స్వాగతించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఎల్లప్పుడూ రాష్ట్రపతి వెంట ఉండడమే మా పనా? అని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో గిరిజనుల ఓట్లు తొలగించిన విషయం ముర్ముకు తెలుసా? అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి రాష్ట్రపతిని బీజేపీ ఉపయోగించుకుంటోందని మమతా బెనర్జీ ఆరోపించారు.

### మమతా బెనర్జీకి నాపై కోపం ఉండొచ్చు: ముర్ము

షెడ్యూల్ ప్రకారం బిదాన్ నగర్‌లో జరగాల్సిన సంథాల్ సదస్సును బెంగాల్ ప్రభుత్వం బాగ్‌డోగ్రా ఎయిర్‌పోర్టు సమీపంలోకి మార్చేసింది. దాంతో శనివారం సదస్సు అక్కడే జరిగింది. సరైన సమాచారం లేకపోవడంతో జనం పెద్దగా హాజరు కాలేదు. దీనిపై రాష్ట్రపతి ముర్ము తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. తనకు స్వాగతం పలకడానికి ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ రాలేదని పేర్కొన్నారు. బిదాన్‌నగర్‌లో సదస్సు జరిగి ఉంటే గొప్పగా విజయవంతం అయ్యేదని అన్నారు. సదస్సు వేదికను ఎందుకు మార్చారో తనకు తెలియదని స్పష్టంచేశారు. గిరిజనుల సంక్షేమాన్ని బెంగాల్ ప్రభుత్వం కోరుకోవడం లేదని తప్పుపట్టారు. తాను బెంగాల్ బిడ్డనని, మమతా బెనర్జీ తన చిన్న చెల్లెలు అని వివరించారు. కానీ, తనను బిదాన్ నగర్‌కు ఎందుకు అనుమతించలేదో తెలియదన్నారు.

## గణపతీ.. లొంగిపోండి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ కేడర్లలో పనిచేస్తున్న మొత్తం 130 మంది మావోయిస్టులు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో లొంగిపోయారు. 124 ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ బి.శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్, ఆపరేషన్స్ అడిషనల్ డీజీ అనిల్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

### దేశ చరిత్రలోనే భారీ లొంగుబాటు..

దేశ చరిత్రలోనే తొలిసారిగా ఇంత పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకు కృషి చేసిన తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతితోపాటు ఇతర అధికారులను అభినందించారు. ఆయుధాలు విడిచి లొంగిపోయే మావోయిస్టుల రక్షణ, ఆరోగ్య భద్రత, ఇతర పునరావాసం విషయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని వెల్లడించారు. అజ్ఞ?జతంలో ఉన్న మావోయిస్టులంతా బయటికి వచ్చి తెలంగాణ పునర్‌నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి ఎక్కడ ఉన్నారన్నది సమాచారం తమ వద్ద లేదన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు మంచి జీవితం గడిపేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారా లేక కుటుంబ సభ్యులతో శాంతియుత జీవితం గడుపుతారా అనేది వారి ఇష్టమని సీఎం పేర్కొన్నారు. మంత్రి సీతక్క సహా ఎందరో మాజీ మావోయిస్టులు రాజకీయాల్లోకి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఎవరైనా కాంగ్రెస్ పార?టలో చేరాలనుకుంటే గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అందుబాటులో ఉంటారని చెప్పారు.

### చర్చలే పరిష్కారం..

'మహాత్మాగాంధీ శాంతియుత పోరాటంతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టారు. ప్రపంచానికి శాంతిమార్గాన్ని చూపారు. ఎంత పెద్ద సమస్యకైనా చర్చలే పరిష్కారం. తెలంగాణ గడ్డపై హింస కుదరదు. రాష్ట్ర ప్రభుత్వం సైతం శాంతియుత మార్గాన్నే అనుసరిస్తోంది. మావోయిస్టుల్లో ఇంకా అజ్ఞాతంలో ఉన్న వారికి సీఎంగా పిలుపునిస్తున్నా. అందరూ జనజీవన స్రవంతిలోకి రండి. తెలంగాణ ప్రభుత్వం మీతో చర్చించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ఉంది'అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

### ఆత్మగౌరవంతో బతికేలా సహకరిస్తాం..

'ఇటీవల లొంగిపోయిన దేవ్‌జీ, చంద్రన్న, సుజాతక్క, రాజిరెడ్డి సహా అందరూ నన్ను కలిసి ఎన్నో అంశాలపై మాట్లాడారు. అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇస్తే జైళ్లలో ఉన్న మావోయిస్టులతోపాటు అజ్ఞ?జతంలో ఉన్న మావోయిస్టులతో చర్చించి సీపీఎం మావోయిస్టు పార్టీని రద్దు చేస్తామని ప్రతిపాదించారు. అయితే రాష్ట్ర స్థాయిలోని అంశాలను పరిష్కరిస్తామని.. నక్సలిజం జాతీయ సమస్య కాబట్టి కేంద్రంతో మాట్లాడతామని వారికి చెప్పాను. రివార్డుల మొత్తం పెంపు, ఇల్లు, వ్యవసాయ భూమి కేటాయింపు, వైద్య సాయం కోసం లొంగిపోయిన మావోయిస్టులు చేసిన విజ్ఞప్తిపై తెలంగాణ ప్రభుత్వం తరఫున సానుకూలంగా ఉన్నాం. లొంగిపోయిన వారికి ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వడంతోపాటు నిమ్స్ వంటి ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తాం. రివార్డుల మొత్తాన్ని పెంచే విషయంలో ఉదారంగా వ్యవహరిస్తాం. పునరావాసం మెరుగ్గా అందించే అంశంపై సీఎస్, డీజీపీ, ఇతర అధికారులతో అధ్యయం చేసి వాటిని పెంచే ప్రయత్నం చేస్తాం. చట్ట పరిధిలో ఎత్తివేయడానికి అవకాశం ఉన్న కేసులను ఎత్తివేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కోర్టు పరిధిలో ఉన్న కేసుల పరిష్కారానికి అవసరమైతే ఒక కమిటీని ఏర్పాటు చేసి తదనుగుణంగా చర్యలు తీసుకుంటాం. లొంగిపోయే వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంతోపాటు ఇళ్లు కట్టుకోవడానికి వారి సొంత గ్రామాల్లో స్థలాలు ఇస్తాం. భూములు అందుబాటులో లేనందున వ్యవసాయ భూమి కేటాయింపులో మాత్రం ఇప్పుడే మాట ఇవ్వలేను. లొంగిపోయిన మావోయిస్టులు సమాజంలో ఆత్మగౌరవంతో కూడిన జీవన విధానం కొనసాగించేలా ప్రభుత్వం సంపూర్ణంగా సహకారం అందిస్తుంది'అని సీఎం రేవంత్ చెప్పారు.

### అమిత్ షా పూర్తి స్వేచ్ఛనిచ్చారు..

'లొంగిపోయిన మావోయిస్టుల ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక వెసులుబాటు కల్పన, నివాస స్థలం, ఇళ్ల కేటాయింపు అంశాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. మాజీ మావోయిస్టు నాయకుల ప్రతిపాదనలను ఇటీవల ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఈ మేరకు ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున చర్చలు జరపడం వల్ల దేశంలోనే తొలిసారిగా ఇంత పెద్ద సంఖ్యలో ఆయుధాలతో, పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారు. 2024 తర్వాత నుంచి 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

## నేపాల్‌లో నవతరం.. విజయ దుందుభి

(మొదటి పేజీ తరువాయి)

మట్టి కరిపిస్తూ అధికారం చేపట్టే దిశగా ఉరకలు వేస్తోంది. నేపాల్‌లో గురువారం పోలింగ్ జరిగి శుక్రవారం ఓట్ల లెక్కింపు మొదలైంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకూ అందిన సమాచారం ప్రకారం 78 స్థానాల ఫలితాలు వెల్లడి కాగా ఆర్ఎస్‌పీ 62 చోట్ల విజయం సాధించింది.

### ఇంజినీర్.. యువతరం నేత బాలెన్

నేపాల్‌లో యువతరం నేతగా ఎదిగిన బాలేంద్ర షా 2022లో కాఠ్‌మాండూ మేయర్‌గా స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. బాలెన్‌గా ప్రసిద్ధుడు. సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశాక కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం నుంచి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ చేశారు. ఆయన యూట్యూబ్ ఛానల్‌కు పది లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఆయన పాడిన తొలిపాట 'సడక్ బాలక్' 2012లో విడుదలైంది. అప్పటికి ఇంకా పాఠశాలలో చదువుతున్న బాలెన్ తదనంతరం అత్యంత ప్రజాదరణ కలిగిన రాప్ గాయకునిగా ఖ్యాతి గడించారు. ఆయన పాటలు ప్రజల క్షేత్రస్థాయి జీవన పోరాటాన్ని, అవినీతిని, అసమానతలను ఎండగడుతూ ఉంటాయని ఓ కాలేజీ విద్యార్థి చెప్పారు. 2025లో అప్పటి ప్రధాని కె.పి.శర్మ ఓలీ సోషల్ మీడియాను నిషేధించినప్పుడు ఆ నిర్ణయంపై జరిగిన పోరాటంలో బాలెన్ ముందువరుసలో ఉన్నారు. 2023లో టైమ్ మ్యాగజీన్ ప్రపంచంలో ఎదుగుతున్న అత్యంత ప్రభావశీలురైన 100 మంది నాయకుల జాబితా రూపొందించింది. అందులో బాలెన్ స్థానం పొందారు. జెన్ జీ ఉద్యమ నేపథ్యంలో ఓలీ నేతృత్వంలోని ప్రభుత్వం కుప్పకూలినప్పుడు బాలెన్‌కు దేశాధినేతగా పట్టం కట్టాలన్న ప్రతిపాదన ప్రముఖంగా వినిపించింది. నాటి తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించేందుకు ఆయన తిరస్కరించారు.

### మోదీ శుభాకాంక్షలు

దిల్లీ: నేపాల్‌లో విజయవంతంగా ఎన్నికలు నిర్వహించినందుకు ఆ దేశ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎస్‌గా జయేశ్? లేదా వికాస్?

(మొదటి పేజీ తరువాయి)

పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో ఆయన స్థానంలో కీలక స్థానాల్లోని 8 మంది ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల్లో నుంచి ఒకరిని సీఎం రేవంత్‌రెడ్డి ఎంపిక చేసుకోనున్నారు. ప్రధానంగా పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్; రోడ్లు--భవనాలు, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ మధ్య పోటీ ఉన్నట్లు సచివాలయవర్గాల్లో చర్చ జరుగుతోంది. వీరిద్దరిలో ఒకరిని రేవంత్‌రెడ్డి సీఎస్‌గా ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా ఉన్న వారిలో శశాంక్‌గోయల్ (ఢిల్లీలో తెలంగాణ భవనస్పెషల్ సీఎస్), సంజయ్ జాజు (కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి), సవ్యసాచిఘోష్ (రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి), నవీన్ మిత్తల్ (ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి), దాన కిషోర్ ( కార్మిక శాఖ, గవర్నర్ స్పెషల్ సీఎస్) ఉన్నారు. వీరితోపాటు ఫార్ములా ఈ--కార్ రేసులో ముద్దాయిగా ఉన్న అర్వింద్‌కుమార్ కూడా ఉన్నారు. అయితే, ఇటీవలే ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు.

### అన్నీతానై...

జయేశ్ రంజన్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత కీలక అధికారిగా మారారు. ఏడెనిమిది సంవత్సరాలుగా ఆయన పరిశ్రమలు, ఐటీ శాఖల ముఖ్యకార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచి?చన తరువాత ఆయన పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సఖ్యంగా లేకపోవడం.. అన్నీ తానై వ్యవహరించడంతోపాటు కేవలం ముఖ్యమంత్రికి మాత్రమే తాను జవాబుదారీ అన్నవిధంగా ఉండటంతో మంత్రి ఒత్తిడి మేరకు ఆయనను అక్కడ నుంచి తప్పించారు. ఆ తరువాత 'టాస్?క'పేరిట సీఎం నేతృత్వంలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ శాఖ వ్యవహారాలను అప్పగించారు. అక్కడ నుంచి తప్పించి ఆయనకు ఈ మధ్యనే పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అయితే ఆయన సీరియస్‌గా ఉండరన్న ప్రచారం విస్తృతంగా ఉంది. ఒక శాఖకు అధికారిగా వ్యవహరించడం వేరు.. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుని వెళ్లడం వేరని ఐఏఎస్ అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో జయేశ్‌రంజన్ ఏ మేరకు సఫలీకృతం అవుతారన్నది ప్రశ్నార్థకమని అంటున్నారు.

### మిగిలిన వారు ఎలా..?

ఇక వికాస్‌రాజ్ అయితే.. కాస్త ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరుంది. ఇప్పటివరకు ఆయన వివాదరహితుడిగా ఉన్నారు. అదే సమయంలో చొరవ తీసుకుని అధికార యంత్రాంగాన్ని ముందుకు నడిపించిన దాఖలాలు పెద్దగా లేవని సచివాలయ వర్గాల కథనం. తెలంగాణ భవన్‌లో స్పెషల్ సీఎస్‌గా ఉన్న శశాంక్‌గోయల్‌ను పిలిచి సీఎస్ పదవిచ్చే అవకాశం లేదంటున్నారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్‌జాజు రాష్ట్రానికి రావడానికి ఇష్టపడటం లేదని సమాచారం. ఇక అర్వింద్‌కుమార్ సస్పెండైన నేపథ్యంలో ఆయన పేరు పరిశీలనకు వచ్చే అవకాశం లేదంటున్నారు. సవ్యసాచి ఘోష్ విషయానికొస్తే.. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే కాస్త గుర్తింపు కలిగిన శాఖల ఫోకల్ పోస్టుల్లో పనిచేస్తున్నారు. ఈ మధ్యనే ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి పొందిన నవీన్‌మిత్తల్, దాన కిషోర్‌లకు సీఎస్ పదవి దక్కే అవకాశం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఎన్నికల నేపథ్యంలో రానున్న రెండేళ్లు ప్రభుత్వానికి కీలకం కావడం వల్ల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను జోడెద్దులుగా ముందుకుతీసుకెళ్లకలిగే అధికారికే రేవంత్‌రెడ్డి పట్టం కడతారని సమాచారం.

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణ

దుబాయ్/బీరుట్: పశ్చిమాసియాలో నిప్పుల వాన కురుస్తూనే ఉంది. బీరుట్, టెహ్రాన్, దుబాయ్ తదితర నగరాలపై బాంబుల మోత మోగుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్‌పై భీకరంగా విరుచుకుపడుతున్నాయి. టెహ్రాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై దాడుల తీవ్రతను పెంచుతూనే ఉంది. దీంతో ఎనిమిది రోజుల క్రితం ప్రారంభమైన యుద్ధం ఇప్పుడప్పుడే ముగిసే సంకేతాలు కనిపించడం లేదు. ఘర్షణ తీవ్రతరమవుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. గల్ఫ్ దేశాలపై తమ దేశం చేసిన దాడులకు క్షమాపణ చెప్పారు. ఇకపై పొరుగు దేశాలను లక్ష్యంగా చేసుకోబోమని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎద్దేవా చేశారు. పొరుగుదేశాలకు ఇరాన్ దాసోహమైందని అన్నారు. వేల ఏళ్ల చరిత్రలో ఇరాన్ లొంగిపోవడం ఇదే తొలిసారి అని వ్యాఖ్యానించారు. ఇందుకు కారణం ఇజ్రాయెల్‌తో కలిసి తాము నిరంతరం చేస్తున్న దాడులేనని చెప్పారు. యుద్ధం ఎనిమిదో రోజైన శనివారం.. పొరుగు దేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్‌లపై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ విరుచుకుపడింది. దాదాపు 16 బాలిస్టిక్, 121 డ్రోన్లను తమపై టెహ్రాన్ ప్రయోగించిందని యూఏఈ తెలిపింది. దుబాయ్ నగరం బాంబులతో దద్దరిల్లింది. ప్రపంచంలో అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఇరాన్ డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి. కొన్ని డ్రోన్లు నేరుగా రన్‌వేను తాకాయి. దీంతో విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇరాన్ నుంచి వచ్చిన 86 క్షిపణులను, 148 డ్రోన్లను అడ్డుకున్నట్లు బహ్రెయిన్ ఒక ప్రకటనలో తెలిపింది. సౌదీ అరేబియా కూడా తమ దేశంపై దాడులను ధ్రువీకరించింది. శాయ్‌బాహ్ చమురు క్షేత్రంపై దాడికి వచ్చిన నాలుగు డ్రోన్లను కూల్చివేశామని తెలిపింది. అమెరికా సేనలు ఉన్న ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపైకి దూసుకొస్తున్న బాలిస్టిక్ క్షిపణిని కూడా అడ్డుకున్నామని సౌదీ పేర్కొంది. టెహ్రాన్ సహా పలు ఇరాన్ నగరాలపై ఇజ్రాయెల్, అమెరికాలు శుక్రవారం రాత్రి నుంచి నిప్పులు చెరుగుతున్నాయి. ఈ దాడుల్లో 80కి పైగా యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ముఖ్యంగా హెజ్‌బొల్లా, ఇతర తీవ్రవాద సంస్థలకు డబ్బులు, ఆయుధాలను సరఫరా చేయడానికి ఇరాన్ వినియోగిస్తున్న టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై విరుచుకుపడ్డాయి. అక్కడ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)కి చెందిన 16 యుద్ధ విమానాలను ధ్వంసం చేశాయి. మరోవైపు ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై శనివారం భారీస్థాయిలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో జెరూసలెం సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. ప్రాణభయంతో ప్రజలు షెల్టర్లకు పరుగులు తీశారు. పర్షియన్ గల్ఫ్‌లో మార్షల్ ఐలాండ్ జెండాతో ప్రయాణిస్తున్న చమురు ట్యాంకర్‌పై దాడి చేసినట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. గల్ఫ్ దేశాలపై ఇటీవల చేసిన దాడులకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణ చెప్పారు. ఇక నుంచి పొరుగు దేశాలపై దాడులు చేయబోమని, అయితే ఆ దేశాల నుంచి దాడిజరిగితే సమాధానం చెబుతామని స్పష్టంచేశారు.



## రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి ఎంపిక

### ఉప్పల్ కాంగ్రెస్ నేతల హర్షం

**ఉప్పల్, మార్చి 7 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఏఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రామంతపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మరియు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, సుర్వి మురళి గౌడ్ (ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ), ఎడవల్లి నరసింహా తదితరులు ఉన్నారు. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎంపిక కావడం కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని తీసుకువస్తుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## చలి వేంద్రం ప్రారంబించిన ఎమ్మెల్యే

**(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 7 :**

జగిత్యాల పట్టణ టవర్ వద్ద శనివారం నిత్య జనగణమన మిత్రబృందం, ఉత్తురీ గంగాధర్ గారి ఆధ్వర్యంలో కి,,శే స్వర్గీయ వుటూరి గంగారాం - సరోజనల జ్ఞాపకార్థం జగిత్యాల టవర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ చలివేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అంతకుముందు నిత్య జనగణమన కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు తోట మల్లికార్జున్,డిష్ జగన్,కొలగాని సత్యం,ఏనుగుల రాజు,కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్,కౌన్సిలర్ జ్ఞానేశ్వర్, బోడ్ల జగదీష్,రేపల్లె హరి కృష్ణ ,సత్తయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

**వేములవాడ, మార్చి 7 (ప్రజాతీర్పు) :**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న పలు సిసి రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది లారీలను సీజ్ చేసిన జైపూర్ పోలీసులు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 7**





మంచిర్యాల జిల్లా చెన్నూర్ పరిధిలో గల ఇసుక క్వారీ నుండి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్లైన్ డెలివరీ ఆర్డర్ తీసుకొని నిర్ణీత గడువు ముగిసిన తర్వాత తదుపరి రోజు అనగా తేదీ:05.03.2026 రోజున అట్టి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న పదిమంది లారీ డ్రైవరుల మీద కేసు నమోదు చేయడం జరిగింది నిర్ణీత తేదీ డెలివరీ అడ్రస్ వద్దకు ఇసుకను సరఫరా చేయకుండా ఇతర ప్రాంతంలో అన్లోడ్ చేయడానికి ప్రయత్నించిన అట్టి లారీ లను ఎస్ టి పిపి జైపూర్ వద్ద సీజ్ చేయడం జరిగింది. వారు తమ యజమానుల ఆదేశాల మేరకు నిర్మల్ లోని డెలివేరి అడ్రసు వెంగ్వాపేట్ కు వెళ్లకుండా జైపూర్, ఎస్,టి,పి,పి, వద్దే ఇసుకను అన్లోడ్ చేస్తే ఎక్కువ ధర వస్తుందని ఇక్కడికి తీసుకొచ్చినట్లు తెలిపినారు. దీనిపై చెన్నూర్ ఇసుక క్వారీ ఇన్చార్జి బెల్లంకొండ భార్గవ్ రావు పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంబంధిత లారీ డ్రైవర్లు మరియు యజమానులు తప్పుడు సమాచారం ద్వారా ఇసుకను లోడ్ చేసుకొని ప్రభుత్వాన్ని తప్పుడు తోవ పట్టించేలా అలాగే ఇతర ప్రాంతంలో అధిక ధరకు విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేయగా, అట్టి ధరఖాస్తు మీద ఎఫ్,ఐ,ఆర్,నమోదు చేసి, అట్టి ఇసుక లారీ లను సీజ్ చేయడం జరిగినధి.

**సీజ్ చేసిన ఇసుక లారీలు**

1).TG-36-T-2555; 2).TS-02-UD-4599 ; 3).TS-02- UD-4545
4).TG-08-U-9369; 5).TS-02-UD-9945; 6).TG-22-T -2368
7).TG-08-T-9919 ; 8).TG-02-T-1999; 9).TG-02-UD-4554
10).TS-31-T-3456. ఈ సందర్భంగా జైపూర్ ఎసిపి మాట్లాడుతూ ఈ కేసు లో బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా రవాణా చేయడం లేదా డెలివేరి చేయాల్సిన ప్రదేశం లో కాకుండా ఇతర ప్రాంతాల్లో అన్లోడ్ చేయడానికి ప్రయత్నించినచో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# జగిత్యాల అభివృద్ధే నా ప్రధాన ఎజెండా

- జగిత్యాల అభివృద్ధే నా ప్రధాన ఎజెండా
- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 7 :**



కేంద్రీయ విద్యాలయం స్థలం విషయం లో నేను చేసిన ప్రతి పనికి పూర్తి ఆధారాలు ఉన్నాయి.ప్రజలకు తెలుసు అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజరిగిన విలేఖరుల సమావేశంలో అన్నారు. జాతీయ రహదారిలో అనంతారం బ్రిడ్జి మరియు రాయికల్ సింగరావు పెట్ బ్రిడ్జి విషయం లో నిధులు ఇంకా ఎందుకు మంజూరు చేయటం లేదు ఆర్టికల్275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు కేంద్ర మంత్రిని కలిసి కోరినా మంజూరు చేయలేదు. జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపీ గారు చిన్న చూపు చూస్తున్నారు. అందువల్లనే నవోదయ పాఠశాలను కోరుట్ల కు కేటాయించారు. కలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఎంపీ అరవింద్ గారు కేంద్రీయ విద్యాలయం విషయం లో ఎమ్మెల్యే సంజయ్ కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు. నన్ను పనిగట్టుకొని బద్నాం చేయాలనీ,ఈర్ష్యా తో కూడిన మాటలు మాట్లాడటం, నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారు. జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారు ఆది వారికి వారి అనుచరులకు నచ్చక కావాలని నాపై పచ్చి అబద్ధాలు మాట్లాడడాన్నీ పూర్తిగా ఖండిస్తున్నా... జగిత్యాల అభివృద్ధి పనులతో నేను సమాధానం చెప్తా ఎప్పుడూ ప్రెస్ మీట్ లు పెట్టీ విమర్శించడం నా నైజం కాదు. ట్యాక్స్ లేని మాటలు ఎవరు ఏదైనా మాట్లాడవచ్చు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి గత ఏడాది నవంబర్ 2025 లో కేంద్రీయ విద్యాలయం స్థలం కోసం లేఖ రాయడం జరిగింది.మంత్రి గారు ఎండార్స్ చేసిన పత్రాలు సైతం వాట్సాప్ కూడా చేస్తా, ఎలాంటి ఫోర్జరీ లేదు అవసరమైతే ఫోరెన్సిక్ ల్యాబ్ కు కు పంపవచ్చు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కేంద్రీయ విద్యాలయం మినీ స్టేడియం కు స్థలం ఇవ్వాలని జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు,ముఖ్యమంత్రి సైతం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.కొన్ని సార్లు పనుల్లో జాప్యం జరుగుతుంది అంత మాత్రాన వ్యక్తి కేంద్రం గా విమర్శ చేయడం తగదు.

**ఎంపీ మాటలు వారి విజ్ఞత కి వదిలేస్తున్న..**

కేంద్రీయ విద్యాలయం విషయం లో నేను చేసిన ప్రతి పని పూర్తి ఆధారాలతో ఉన్నాయి.సోషల్ మీడియా యుగం లో ఎది దాచాలన్నా ఏదీ దాగదు అన్నారు. చల్గల్ వాళంతరి లో దాదాపు ఇంకా 80 ఎకరాలు భూమి ఉంది. ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి టెండర్ ప్రక్రియ పూర్తి అయింది కాంట్రాక్టర్ కూడా రెడీ గా ఉన్నాడు. కేంద్రీయ విద్యాలయం టెండర్, కాంట్రాక్ట్ గురించి తనకు సమాచారం లేదు ఎవరో తెలియదు. సిద్ధంగా ఉన్న ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి స్థలం విషయం లో కొంత ఆలస్యం తో విద్య సంస్థల ఏర్పాటు కోసం విద్యార్థుల విద్య కోసం నిరంతరం పని చేస్తున్నా ... కేంద్రీయ విద్యాలయం నుండి కలెక్టర్ గారి దృష్టికి స్థలం విషయం రాగా ఆర్ డి ఓ గారు చల్గల్ వాలాంతరి స్థలం మ్యాప్ తో సహా సర్వే చేసి 5 ఎకరాలు పంపడం జరిగింది. మంత్రులను ముఖ్యమంత్రి గారిని స్థలం విషయం లో పలుమార్లు కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొంత ఆలస్యం అవడం సహజం. ఆర్టికల్275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు కేంద్ర మంత్రిని గతం లో కోరగా ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదు. జగదల్ పూర్ నిజామాబాద్ జాతీయ రహదారి అనంతారం బ్రిడ్జి మరియు రాయికల్ సింగరావు పెట్ బ్రిడ్జి విషయం లో నిధులు మంజూరు చేయాలని ఎంపీ గారిని కోరగా నిధుల మంజూరుకు జాప్యం ఎందుకు చేస్తున్నారు. కలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అంతేకాని విమర్శ లు చేయటం సరికాదు.. జగిత్యాల నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు మీ వంతుగా కేంద్రం నుండి నిధులు మంజూరు కోసం ఎంపీ గారు కృషి చేయాలి... కేంద్రీయ విద్యాలయం విషయం లో రాజకీయాలు చేయడం బాధాకరం... అన్ని వర్గాల వారు కలిసి నన్ను గెలిపించారు... సేవా కోసమే ప్రజలలోకి వచ్చా... వ్యక్తి గత దూషణలు రాజకీయాలకు మంచిది కాదు... మాజీ మున్సిపల్ చైర్మన్ బొగ శ్రావణి బి అర్ ఎస్ ఛైర్మెన్ గా ఉండి 6 నెలలు ఎంపీ గారితో చర్చలు జరిపి బీజేపీ లో చేరారు అని ఎంపీ గారే అన్నారు.ప్లాన్ ప్రకారం నాపై వ్యక్తిగత దూషణలు మాజీ ఛైర్మెన్ చేశారు అని నేడు తెలిసింది. వారి అనుచరుల కోసమే,తప్పుడు సమాచారం తో నాపై ఎంపీ గారు విమర్శలు చేస్తున్నారు. జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపీ గారు చిన్న చూపు చూస్తున్నారు.అందువల్లనే నవోదయ ను కోరుట్ల కు కేటాయించారా.. చల్గల్ స్థలం జాప్యం కావడం తో ప్రజలకు విద్యార్థులకు రైతులకు ఉపయోగం గా ఉన్న అంతర్గం అంబారీ పెట్ ,నూకపల్లి,తదితర స్థలాన్ని నేను సూచించడం జరిగింది. గ్రూప్ రాజకీయాలను నేను ప్రోత్సహించను... అన్ని పార్టీల నాయకులు,సొంత పార్టీ గ్రూప్ నాయకులు సైతం ప్రజల ఆమోదం ఉన్న వారినే టార్గెట్ చేస్తారు.. ముఖ్యమంత్రి కి చదువు లేదని ఏమి తెలియదని విమర్శించిన ఎంపీ ప్రధాన మంత్రి ఎంత వరకు చదివారు చెప్పాలి ,మోడి జి నీ చాయ్ వాలా అని పిలిస్తే కానీ అలా పిలుస్తామా మేము హుందాగా ఉంటాం అని ఎంపీ గారిని ప్రశ్నించారు ఎమ్మెల్యే. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని అనంతరం మన ప్రాంత అభివృద్ధి పై దృష్టి సారించాలని, అభివృద్ధి విషయం లో కేంద్ర నిధులు అవసమైతే ఎంపీ గారితో కలిసి పనిచేస్తా అని,రాజకీయాల్లు ఆదర్శంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగినందయ్య,మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ పర్వీన్ మున్నా,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, చాంద్,నాయకులు గట్టు సతీష్,క్యాదసు నాగయ్య,బాలే శంకర్,తోట మల్లికార్జున్,అహమ్మద్,చందా పృథ్వీ,బద్దం జగన్ మోహన్ రెడ్డి,బోడ్ల రాజు,కొలగాని సత్యం,మ్యానపురిమహేష్, కయ్యుం, కుసరి అనిల్,కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్,సాయి కిరణ్, ఏనుగుల రాజు,శ్రీనివాస్, శ్రీరామ్ భిక్షపతి,రామకృష్ణ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం- అన్నప్రాసన

**వేములవాడ, మార్చి 7 (ప్రజాతీర్పు) :**

ఈరోజు వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ లెవల్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం మరియు అక్షరాభ్యాసం నిర్వహించబడింది. 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి పాల్గొని అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం చేశారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి గారు యూనిఫాంలను పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డిగార్లను అంగన్వాడీ టీచర్లు సన్మానించారు.



## శాంత బాపు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల ముగింపు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 7**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామ సర్పంచ్ వడుగూరి శాంత-బాపు ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందచేసిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ క్రీడల్లో గెలుపో టములు సహజమని, క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నిరంజన్ గుప్తా, రెబ్బెన, నాయకన్ పేట, భీమిని సర్పంచ్లు రవి, పద్మ-అశోక్, శ్రీకాంత్ గౌడ్, జజ్జరవెల్లి ఉపసర్పంచ్ రాజ్ కుమార్, బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు రాజ్ కుమార్ యాదవ్, నియోజకవర్గ బి ఆర్ ఎస్,వై అధ్యక్షుడు మహేష్ గౌడ్, నాయకులు సుదర్శన్, ప్రవీణ్, అశోక్, రాజన్న, శంకర్, రవి రావు, లింగయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 7 :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీమినిలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 7



మంచిర్యాల జిల్లాలో ఈరోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి ఈరోజు భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్య శిబిరమును ప్రారంభించిన స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత, ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయుచున్న స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య శిబిరములను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ శిబిరములను సద్వినియోగం చేసుకోవాలని కోరినారు ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ చిన్న పిల్లలకు టీకాలు తల్లి బిడ్డల సేవలు చిన్నపిల్లలకు అందిస్తున్న వైద్య సేవలు కంటికి సంబంధించిన నిపుణులచే చికిత్సలు జనరల్ ఫిజీషియన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు అదేవిధంగా ఆర్థోపెడిక్ డెంటల్ మొదలైన స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య సేవలను అందిస్తున్నాము అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అసంక్రమణ వ్యాధులు తెలుసుకొనడానికి 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడము రోగులను వ్యాధులను గుర్తించడం మందులు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది అదేవిధంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కు సంబంధించిన పరీక్షలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి ప్రబలకుండా చర్యలు చేపట్టడం గ్రామపంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ సహకారంతో దోమలు పెరగకుండా చర్యలు చేపట్టడం కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నది అదేవిధంగా మానసిక ఆరోగ్యం పైన అవగాహన కార్యక్రమాలు రోగులను త్వరగా గుర్తించడము టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందజేయడం పౌష్టికాహారం కోసం కిట్లులను అందజేయడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మహిళా సంఘాలు ఐకెపి బృందాలు పాల్గొంటున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. తొందరగా వ్యాధులను గుర్తించడము వాటికి సంబంధించిన వ్యాధి నిపుణులను గ్రామాలకు తరలించడం చికిత్సలు అందజేయడం అవగాహన కల్పించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రష్మీ,, డాక్టర్ సౌజన్య,డాక్టర్ రావు రవళి,డాక్టర్ తారక్,డాక్టర్ రఫీ డాక్టర్ షబ్బీర్ అహ్మద్, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిర్మల,డిపిఓ ప్రశాంతి,డి పి హెచ్,ఎన్,ఆర్,ఎస్, పద్మ,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,సి,హెచ్,ఓ, జలపతి ఉమా శంకర్,ఆరోగ్య ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు



## భగత్ సింగ్ స్ఫూర్తిగా యువత ముందుకు నడవాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్

(వకుళాభరణం భానుప్రకాష్, ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 7 :

దేశం కోసం ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వర్ధంతి పురస్కరించుకొని గీతా భవన్ చౌరస్తాలో వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఆనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు, యువత పయనిశీచడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను, చెడు అలవాట్లను విడనాడాలని వారు పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలుకన్నాడని వారు అన్నారు. మతోన్మాద ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నేత చంచాల మురళి పెనుమల్ల భాస్కర్ అవినాష్ రాజేష్ ఎండి రెహాన్ ఎస్ అరవింద్ కే సాగర్ ఎస్ మనోజ్ ఎస్ శివరాం గౌతమ్ అనిల్ సాయి ప్రణీత్ అనిల్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ పొన్నం రవిచంద్ర 'ది ఫస్ట్ యాక్షన్ హీరో ' కు గద్దర్ పురస్కారం

(వకుళాభరణం భానుప్రకాష్, ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 7 :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ లో కరీంనగర్ కు చెందిన డాక్టర్ పొన్నం రవిచంద్ర డాక్యుమెంటరీ విభాగంలో పురస్కారాన్ని సాధించారు. శనివారం హైదరాబాదులో విలేకర్ల సమావేశంలో 2025 తెలుగు సినిమాల వివిధ విభాగాలకు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. డాక్యుమెంటరీ విభాగానికి సంబంధించి

తెలంగాణ ముద్దుబిడ్డ బాలీవుడ్ లో 300కు పైగా సినిమాలలో నటించి, నిర్మించి దర్శకత్వం వహించిన పైడి జయరాజ్ జీవన చిత్రంపై డాక్టర్ పొన్నం రవిచంద్ర రూపొందించిన "ద ఫస్ట్ యాక్షన్ హీరో" డాక్యుమెంటరీకి రెండవ అత్యుత్తమ డాక్యుమెంటరీగా అవార్డు గెలుచుకుంది.డాక్టర్ పొన్నం రవిచంద్ర సీనియర్ జర్నలిస్టుగా, కవిగా, రచయితగా, డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాతగా, సినీ నిర్మాతగా తనదైన ముద్ర వేసిన

సృజనశీలి. కరీంనగర్ ఫిలిం భవన్ కు కరీంనగర్ ఫిలిం సొసైటీ కి గత 8 ఏళ్ళ నుంచి అధ్యక్షుడిగా సినీ రంగ వికాసం కోసం, అత్యుత్తమ సినిమాల ప్రదర్శన ద్వారా యువతలో సినిమా కళ పట్ల ఆసక్తిని కలిగించే దిశగా ఎంతో కృషి చేస్తున్నారు. ఆ క్రమంలోనే పైడి జయరాజ్ జీవన ఇతివృత్తంతో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి లక్షల రూపాయల వ్యయంతో ఈ డాక్యుమెంటరీని రూపొందించారు . దీనికోసం ఆయన ముంబైకి వెళ్లి పైడి జయరాజ్ వారసులతో సంప్రదించి అరుదైన ఫోటోగ్రాఫ్ లను, వీడియోలని సేకరించి అపూర్వమైన డాక్యుమెంటరీని రూపొందించడం విశేషం. దీనివల్ల తెలుగు ప్రపంచానికి తెలంగాణ సినీ ప్రేమికులకు పైడి జయరాజ్ గురించిన ఎన్నెన్నో విశేషాలు వెలుగు లోకి రావడానికి, తెలంగాణ జాతి ఖ్యాతి సినీరంగంలో ఎదిగిన తీరుకు ఈ డాక్యుమెంటరీ అద్దం పట్టిందని, డాక్టర్ పొన్నం రవి చంద్ర కు ప్రతిష్టాత్మక తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డు డాక్యుమెంటరీ విభాగంలో రావడం ఆనందగా ఉందని కరీంనగర్ జిల్లాకు చెందిన కవులు రచయితలు సినిమా ప్రేమికులు నలిమెల భాస్కర్ పిఎస్ రవీంద్ర నగునూరి శేఖర్ గాజోజు నాగభూషణం మాడిశెట్టి గోపాల్ అనంతాచార్య కూకట్ల తిరుపతి కందుకూరి అంజయ్య బూర్ల వెంకటేశ్వర్లు లక్ష్మి గౌతమ్ అనిల్ వరాల మహేష్ ముజఫర్ కోలా రామచంద్ర రెడ్డి అశోక్ రావు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించిన పలు సాహిత్య, సాంస్కృతిక, కళా సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్ సీసీ క్యాడెట్ అభిరామ్ ను సన్మానించిన సిపి గౌస్ అలాం

(వకుళాభరణం భానుప్రకాష్, ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 7 :



న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎన్ సిసి (ఆర్ డిసి) కేడెట్ అక్కినపల్లి అభిరామ్ ను శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆయన క్యాంప్ ఆఫీస్ లో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిరామ్ దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర శ్రమకు నిదర్శనమని పేర్కొన్నారు. చిన్నతనంలోనే రాష్ట్రపతి ప్రధానమంత్రి సమక్షంలో రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొనడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాక్యత మాడిశెట్టి గోపాల్ , భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నంది మేడారంలో రెండవ మోటార్ ప్రారంభం

(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 7 :

త్వరలో జోగాపూర్ రానున్న ఎల్లంపల్లి నీరు నంది మేడారం పంప్ హౌస్ లో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ఆదేశాలతో అధికారులు రెండవ మోటార్ను ప్రారంభించారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుండి వేములవాడ నియోజకవర్గంలోని జోగాపూర్ పంప్ హౌస్ లోకి త్వరలోనే నీరు రానున్నాయి..

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి: మంత్రి కొండా సురేఖ

ఉమ్మడి వరంగల్, మార్చి7(ప్రజా తీర్పు బ్యూరో):

మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ నగరంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34 ,35 డివిజన్లో 157 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జి డబ్ల్యూ ఎం సి మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, అధికారులు, రిసోర్స్ పర్సన్స్ పార్వతి, సుప్రియ, పావని, మహిళలు పాల్గొన్నారు.





## గర్భిణీ స్త్రీలు, చిన్నారుల పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 7

జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు అలాగే చిన్నారుల నిమిత్తం బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వము గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు అందజేస్తున్న పోషకాహారములను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డు ఏఎన్ఎం నర్స్ ఆర్పి, అంగన్వాడీ సిబ్బంది మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## గర్ల్స్ హైస్కూల్లో లీగల్ లి టరసి పై అవగాహన కార్యక్రమం

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 7.

విద్యార్థులు చట్టబద్ధమైన అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని బాలల హక్కులు మరియు భద్రత అంశాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలని ప్రముఖ సైకాలజిస్ట్ న్యాయవాది కూకట్ల కొమురయ్య అన్నారు. జగిత్యాల లో శనివారం స్థానిక గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు రక్షణ మరియు భద్రతపై పాఠశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌమార దశలో వచ్చే మార్పులు ఎమోషన్స్ఎలా అదుపు చేసుకోవాలో వివరణాత్మక సందేశం ఇచ్చారు బాలల హక్కులు విద్య రక్షణ భద్రత విషయాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్ ఉపాధ్యాయులు బోనగిరి దేవయ్య .పల్లె శ్రీనివాస్ రెడ్డి. రజిత. కుమార్. రాజేందర్. రజాక్ కుతుబుద్దీన్ కమలాకర్ రెడ్డి. కరుణాకర్.అశోక్. సత్యనారాయణ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 7

జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సాయికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.




## త్రివేణి స్కూల్ కిడ్స్ క్యాంపస్‌లో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

కుత్బుల్లాపూర్, మార్చ్ 7 ((ప్రజాతీర్పు)

త్రివేణి స్కూల్ కిడ్స్ క్యాంపస్‌లో ఘనంగా సైన్స్ ఎక్సపో యాక్టివిటీ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుమారు 300కు పైగా శాస్త్ర ప్రాజెక్టులను ప్రదర్శిస్తూ తమ సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల సీనియర్ మోస్ట్ ఫిజిక్స్ అధ్యాపకురాలు, మహిళా సాధికారత మరియు ఎన్‌సీఈఆర్‌టీ కార్యక్రమాలతో అనుబంధంగా పనిచేస్తున్న శ్రీమతి నాగమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి త్రివేణి స్కూల్ సీఎస్‌ఓ సుబ్బారావు , సీఆర్వో వెంకట్రావు , ప్రిన్సిపల్ శ్రీమతి శివ కీర్తన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నళిని నాయకత్వంలో త్రివేణి స్కూల్ కిడ్స్ క్యాంపస్‌లో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన అనేక మంది తల్లిదండ్రులు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా వీక్షించి, వారి సృజనాత్మకతను మరియు వినూత్న ఆలోచనలను ప్రశంసించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గురువులను మరియు విద్యార్థులను అభినందించారు.



# గంట రవికుమార్ చేతుల మీదుగా పంచాంగ ఆవిష్కరణ

ఉమ్మడి వరంగల్, మార్చి 7 (ప్రజా తీర్పు బ్యూరో):

శ్రీ సోమేశ్వర ఆస్ట్రాలజికల్ సెంటర్ వ్యవస్థాపకుడు స్వర్ణకంకణదారి , జ్యోతిష్య బ్రహ్మ శివశ్రీ కాళేశ్వరం సుమన్ శర్మ రూపొందించిన శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని భద్రకాళి దేవస్థానంలో అమ్మవారి సన్నిధానంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ ఆవిష్కరించారు. పూజ అనంతరం మొదటి పంచాంగము ఆగమ సామ్రాట్ భద్రకాళి శేషుకు అందజేశారు . ఈ సందర్భంగా సుమన్ శర్మ మాట్లాడుతూ మన హిందూ జీవన సాంప్రదాయ విధానంలో ఉగాది పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. తిథి ,వారము, నక్షత్రము, యోగము, కరణముల గురించి సవివరముగా తెలియజేసేదే పంచాంగం అని , భారతీయ జీవన సంస్కృతిలో వేదములు షట్ శాస్త్రములు చాలా ముఖ్యమైనవి అన్నారు. వేద పురుషుని కంగభూతములైన శాస్త్రములు శిక్ష , కల్పము , వ్యాకరణము, నిరుక్తము , చందస్సు ,జ్యోతిష్యం. జ్యోతిషాం అయనం చక్షుః వేద పురుషునికి జ్యోతిష్య శాస్త్రముకనులాంటిద న్నారు. జ్యోతిసాం సూర్యాది గ్రహణాం బోధకం శాస్త్రమ్ జ్యోతిష్యమునకు సాక్షిభూతములు సూర్యచంద్రులు కాల గణనమునకు పంచాంగము ఆధారభూతము కాగలదన్నారు. ఇది ఒక విస్తృత విశ్వగోళ శాస్త్రరహస్యమని, భారతీయ ఆర్ష విద్యలపట్ల గౌరవమున్న ప్రతి మానవుడు పంచాంగాన్ని అభిమానించాలన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని , ధరలన్నీ కూడా నియంత్రలో ఉండాలని , ప్రభువుల మధ్య మంచి స్నేహ భావము ఉండాలని , పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని , ఏలాంటి భయంకరమైన యుద్ధాలు జరగకుండా ప్రజలందరూ సంతోషంగా ప్రశాంతముగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ కాళేశ్వరం సుమన్ శర్మ జ్యోతిష్య శాస్త్రంలో విశేష అనుభవం కలిగిన నిపుణులని, ఆయన జ్యోతిష్య శాస్త్రంలో ట్రిపుల్ పిహెచ్‌డి చేసిన మహా పండితులుగా పేరుగాంచిన మహానుభావుడని, సుమన్ శర్మ జ్యోతిష్యం మాత్రమే కాకుండా వాస్తు, సంఖ్యాశాస్త్రం, వైద్య జ్యోతిష్యం వంటి అనేక విభాగాల్లో దిగ్గజం అని కొనియాడారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా ప్రశాంతముగా ఉండాలని ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.




# పాత పెన్షన్ సాధనకు కదిలిన రాజన్న సిరిసిల్ల 2003 డిఎస్సి ఉపాధ్యాయులు

(కవ్వాల సురేందర్ ప్రజా తీర్పు, వేములవాడ) మార్చి 7 :

పాత పెన్షన్ లోకి నెట్టి వేయబడిన 20 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2003 డిఎస్సి ఉపాధ్యాయులు 3000 మందికి పైగా ఇందిరాపార్క్ హైదరాబాద్లో ఈరోజు మహా విజ్ఞాపన సభను నిర్వహించడం జరిగింది ఇట్టి మహా విజ్ఞాపన సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి పెద్ద ఎత్తున 2003 డిఎస్సి ఉపాధ్యాయులు వందమందికి పైగా తరలి వెళ్లి ఆ విజ్ఞాపన సభలో పాల్గొని ఉపాధ్యాయుల ఐక్యతను, పాత పెన్షన్ ఆవశ్యకత పట్ల, ఉన్నటువంటి పట్టుదలను తెలియజేశారు... 2004 సెప్టెంబర్ 1స్ లోపు నోటిఫికేషన్,రాత పరీక్షలు , ఫలితాలు విడుదల చేసినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నియామక ప్రక్రియ ఆలస్యం కాబడి కొత్త పెన్షన్ విధానం లోకి బలవంతంగా నెట్టి వేయబడ్డామని,కేంద్ర ప్రభుత్వ మెమో నం 57/4,57/5 మరియు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకుని వెంటనే 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.... ఈ రోజు హైదరాబాదులో జరిగిన మహా విజ్ఞాపన సభ లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కన్వీనర్ ఎడ్ల కిషన్,కోశాధికారి వంగ తిరుపతి, కో కన్వీనర్లు అంబటి శంకర్, గుర్రం మల్లారెడ్డి, మధుసూదన్ ,పులి రాంగోపాల్, మల్లిఖార్జున్ ,శ్రీనివాస్ సంధ్య ,పద్మ ,భాగ్యలక్ష్మి స్వరాజ్యలక్ష్మి మో వారు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, మార్చి 7 (ప్రజా తీర్పు)

వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు..

# విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత: ఎంపీ

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం




ఉమ్మడి వరంగల్, మార్చి 7 (ప్రజా తీర్పు బ్యూరో) :

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో అగ్రగామిగా తెలిపేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ( దిశా) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గత దిశా సమావేశంలో నిర్ణయించిన అంశాలపై తీసుకున్న చర్యలు, మహిళా శిశు సంక్షేమ, జిల్లా వైద్య ఆరోగ్య, విద్యా, వ్యవసాయ గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య, నీటిపారుదల, గనులు, భూగర్భ జల, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, జిల్లా ముఖ్య ప్రణాళిక తదితర శాఖలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో దిశా కమిటీ ఛైర్ పర్సన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్ పై దృష్టి సారించాలని అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో ఉండాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యేంతవరకు స్నాక్స్ అందజేయాలన్నారు. గర్ల్స్ హాస్టల్ ను తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ సోలార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, వాటిని ఏర్పాటు చేయడం ద్వారా నిరంతరాయంగా సోలార్ విద్యుత్ నఅందజేయవచ్చన్నారుప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అధికారులుప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ ఉండాలనేది ఎంతో ముఖ్యమనిసుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఇచ్చిందని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వైద్య ఆరోగ్య సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకుపటిష చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జి- రామ్ జీ పథకం గైడ్లైన్స్ తెలియజేయాలన్నారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు నివారణకు చర్యలు చేపట్టాలని నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రోడ్లపై చాలా చోట్ల విద్యుత్ దీపాలు లేవని, వెంటనే అమర్చాలని అన్నారు. వచ్చే దిశా సమావేశానికి అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులపై సమగ్ర వివరాలతో హాజరుకావాలని అన్నారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బాలికలకు వేసే హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం, అదేవిధంగా టీజీ రెడ్కో ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకానికి సంబంధించిన పోస్టర్లను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజ్ ,గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ హాయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలులో అందరూ భాగస్వామ్యం కావాలి: ఎమ్మెల్యే

## పట్టణాలు గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యం

ఉమ్మడి వరంగల్ , మార్చి 7 (ప్రజా తీర్పు బ్యూరో) :

పట్టణాలు గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన పరిశుభ్రత ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ మంత్రి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం చెరువు సమీపంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , నగర మేయర్ గుండు సుధారాణి, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానికులతో ఎమ్మెల్యే, మేయర్ ప్రమాణం చేయించి అందరూ బాధ్యతగా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికనురూపొందించిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే 99 రోజులలో పట్టణాభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సానిటరీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అడుగులో అడుగు వేస్తూ అద్భుతాలు సృష్టిస్తోంది మహిళ

(కవ్వాల సురేందర్ ప్రజా తీర్పు, వేములవాడ) మార్చి 7 :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " ఆమె తల్లిగా లాలుస్తుందని, చెల్లిగా తోడుంటుందని, భార్యగా బాగోగులు చూస్తూ దాసిలా పనిచేస్తుందని, కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుందని, అంతటి గొప్ప మహిళలకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సుదినమని, యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతాః అని పెద్దలు అన్నారని, ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు విహరిస్తారనే ఆర్యోక్తి ఉన్నదని, మహిళ సృష్టికి మూలమని, శక్తి స్వరూపిణి మరియు కుటుంబానికి వెన్నెముకని, ఓర్పు, సహనం, ప్రేమతో కుటుంబాన్ని నడిపిస్తూనే నేడు విజ్ఞాన శాస్త్రం నుండి అంతరిక్షం వరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారని, వంటింటికే పరిమితం కాకుండా ప్రపంచాన్నే ఏలే సత్తా ఉన్న ఆధునిక మహిళా సాధికారత ప్రతి రంగంలోనూ ప్రతిబింబిస్తోందని, మహిళలకు గౌరవం ఇవ్వడం అంటే సమాజ పురోభివృద్ధికి దోహదపడటమేనని, వారి సృజనాత్మకత, సాహసం మరియు ప్రేమ ప్రపంచాన్ని మెరుగుపరుస్తున్నాయని, మగవాడి చదువు అతనికే పరిమితం కానీ ఆడవాళ్ళ చదువు ఇంటికి వెలుగు అని, విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తూ, ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారని, మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదని, స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదని, నేటి ఆధునిక మహిళలు పురుషులతో సమానంగా ప్రగతి వైపు దూసుకుపోతున్నారని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పులి శారద,లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వేడుకలు

పటాన్ చేరు, మార్చి 07 (ప్రజాతీర్పు)




మహిళలు సమాజ మద్దతును కాక, పురుషులతో పాటు సమానత్వాన్ని కోరుకుంటున్నట్టు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వక్తలు స్పష్టీకరించారు. 'లాభం కోసం ఇవ్వండి' (గివ్ టు గెయిన్) అనే ఇతివృత్తంతో గీతం మహిళా సాధికారత సెల్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్యానెల్ చర్చ జరిగింది. ఇందులో వింగ్ కమాండర్లు- దుండిగల్ ఎయిర్ ఫోర్స్ యూనిట్ నుంచి స్నేహ సింగ్, బేగంపేట ఎయిర్ పోర్స్ యూనిట్ నుంచి సహీనా ఖాన్, అరియటిస్ వ్యవస్థాపకురాలు పరిమళ అలమూరి, గీతం పూర్వ విద్యార్థిని-మెర్స్క్ ఇంజనీరింగ్ మేనేజర్ చావలి సుమన వంటి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. చర్చ సందర్భంగా, వింగ్ కమాండర్ స్నేహ సింగ్ మాట్లాడుతూ, మహిళలు తమను సమానంగా చూడాలని, వారి ఆకాంక్షలను నమ్మకంగా కొనసాగించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. వైమానిక దళంలో చేరాలనే తన నిర్ణయం దృఢ సంకల్పం నుంచి వచ్చిందే తప్ప, ఏదో అవకాశం వచ్చిందని కాదన్నారు. తన కెరీర్ లో లింగ వివక్షను ఎదుర్కొన లేదని, వృత్తిపరంగా తాను రాణించడానికి ఎందరో పురుష మార్గదర్శులు సహకరించినట్టు సుమన తెలిపారు. సాయుధ దళాలలో విజయం సమష్టి కృషి, వృత్తి నైపుణ్యం మీద ఆధారపడి ఉంటాయని, అక్కడి బాధ్యతలు లింగభేదాలను చూడవని వింగ్ కమాండ్ సహీనా ఖాన్ చెప్పారు. విషయ నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను పరిమళ నొక్కి చెబుతూ, జ్ఞానంపై పట్టు గౌరవం, గుర్తింపును పొందుతాయన్నారు. భారతదేశ పురాతన జ్ఞాన వ్యవస్థల నుంచి నేర్చుకోవాలని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి ఆధునిక సందర్భాలకు అనుగుణంగా వాటిని మార్చుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. భారత వాయుసేనలో మహిళల అభివృద్ధి చెందుతున్న పాత్ర గురించి స్నేహ మాట్లాడుతూ, ఒకప్పుడు ఈ దళం పురుషాధిక్యంలో ఉన్నప్పటికీ, యుద్ధ పైలెట్లుగా, సీనియర్ నాయకత్వ పదవులతో సహా మహిళలు ఇప్పుడు గణనీయంగా రాణిస్తున్నట్టు తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణ, స్థితిస్థాపకత వ్యక్తులు లింగంతో సంబంధం లేకుండా సవాళ్లను అధిగమించడానికి వీలు కల్పిస్తాయని ఆమె వ్యాఖ్యానించారు. ప్రేక్షకుల ప్రశ్నలకు ప్యానెలిస్టులు సమాధానమిస్తూ, ప్రజల దృక్పథాలను అర్థం చేసుకోవడం, సమానత్వాన్ని ప్రోత్సహించడం, స్వీయ-చొరవ ద్వారా విశ్వాసాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలకు బాధ్యత వహించాలని, ఫలితాలను అందించడంపై దృష్టి సారించాలని ప్రోత్సహించారు. సామర్థ్యం, పనితీరు చివరికి విజయాన్ని నిర్వచిస్తాయన్నారు. ఈ సందర్భంగా, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ, గీతం నాయకత్వ పాత్రలలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని గణాంకాలతో సహా వివరించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు, సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి పర్వేకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కప్ పికిల్ బాల్ పోటీలలో మూడు బంగారు పతకాలు గెలుచుకున్న బీఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజును సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అల్పాహార విందుతో వేడుకలు ముగిశాయి

# నీల్వాయి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు
మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 7



మత్తు పదార్థాల నివారణపై అవగాహన -- ఉచిత కంటి పరీక్షలు, మహిళలకు చీరల పంపిణీ, విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం పిల్లల భద్రతే ప్రథమ ప్రాధాన్యం డ్రగ్స్ నిర్మూలనకు పోలీసుల కృషి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ నీల్వాయి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం మరియు అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువత, విద్యార్థులు మరియు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని వేమనపల్లి మండలం మంగెనపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ముఖ్య అతిథిగా హాజరై యువత మరియు స్థానిక ప్రజలకు మత్తు పదార్థాల నివారణపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించి యువతను కాపాడటం పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తు కోసం చదువుకోవాలని ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలను అన్ని వసతులతో ఏర్పాటు చేసినప్పటికీ, కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై క్రమశిక్షణను కోల్పోయి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చదువు శారీరక దారుఢ్యం మరియు క్రమశిక్షణ పెరగాలంటే విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండగలరని తెలిపారు. వేమనపల్లి ప్రాంతంలో నాటు సారా తయారీ ఎక్కువగా జరుగుతోందని, దాని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని మరియు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. పోలీస్ శాఖ తరఫున ఎన్ని సార్లు దాడులు చేసి సారా స్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ, ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే పూర్తిగా దీనిని నిర్మూలించగలమన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సాధించేందుకు ప్రజలు, యువత మరియు ప్రజా ప్రతినిధులు పోలీసులతో కలిసి పనిచేయాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించడంతో పాటు కళ్లజోడులను కూడా పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. మార్చి 14, 2026 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి ఎగ్జామ్ ప్యాడ్లు మరియు కంపాస్ బాక్సులను పంపిణీ చేశారు. అదేవిధంగా "ఎరైవ్ అలివ్ " కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ డ్రైవర్లు మరియు ఆటో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్ల కంటి చూపును మెరుగుపరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. నీల్వాయి పోలీస్ శాఖ ప్రజల సంక్షేమం, భద్రత మరియు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ గారు, ఏసీపీ జైపూర్ వెంకటేశ్వర్లు, సీఐ చెన్నూర్ రూరల్ కృష్ణ, నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, నీల్వాయి పోలీస్ సిబ్బంది, వేమనపల్లి మండల సర్పంచులు, స్థానిక ప్రజలు, యువత మరియు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## కొండాపూర్ లోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

శేరిలింగంపల్లి, మార్చి 7 (ప్రజా తీర్పు ) :

కొండాపూర్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు తమ తొలి విద్యా మెట్టును అధిరోహించి పై తరగతులకు వెళ్తున్న తరుణంలో నిర్వహించిన ఈ వేడుక కంటికి పండువగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డీఎస్పీ రాంబాబు మాట్లాడుతూ.. చిన్నారులకు చిన్న వయసులోనే ఇటువంటి ప్రోత్సాహకాలు అందించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే గొప్ప భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్ శివకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావంతి మరియు పీపీటీ ఇన్‌చార్జ్ నళిని కొండ సమక్షంలో విద్యార్థులకు పట్టాలు మరియు ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. తమ పిల్లల తొలి విజయాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో గర్వంగా, ఆనందంగా భావించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి విద్య తో పాటు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఉమ్మడి వరంగల్, మార్చి 7 (ప్రజా తీర్పు బ్యూరో):



విద్యార్థులకు మంచి విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం కల్పించడమే ప్రభుత్వ బాధ్యత అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామం లోని కస్తూర్బా బాలికల పాఠశాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంకా ఎలాంటి సదుపాయాలు అవసరమో అడిగి తెలుసుకుని, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో భోజనం, వసతి, తరగతి గదులు, ఇతర సదుపాయాలను పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన కటారి

జగిత్యాల రూరల్, మార్చి 07 (ప్రజాతీర్పు)

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో చెవులమద్ది రాజయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలు ఇచ్చి, ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు ఇట్టి కార్యక్రమంలో నక్క విజయ్, చెవులమద్ది హన్మండ్లు, కిష్టంపేట రమేష్ రెడ్డి, నల్ల నరసింహ రెడ్డి, చిర్ర దిలీప్, చెవులమద్ది మల్లేశ్, చెవులమద్ది సంతోష్, చెవులమద్ది విక్రమ్, చెవులమద్ది గంగాధర్, పల్లె నల్లగొండం, చెవులమద్ది గంగమల్లు, చెవులమద్ది పోచయ్య, చుక్కయ్య, రాజలింగు, చంద్రయ్య, పాల్గొన్నారు.




## న్యాయవాది పరిషద్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సిద్దిపేట మర్చి 7 (ప్రజా తీర్పు ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా న్యాయవాది పరిషద్ ఆధ్వర్యంలో జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమం జాతీయత భావం ఉట్టిపడేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషద్ జిల్లా అధ్యక్షులు రామవరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం న్యాయవాది పరిషద్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా న్యాయవాదులు మరియు యువ న్యాయవాదుల అభివృద్ధి కోసం స్టడీ సర్కిల్స్‌ను ప్రారంభించి, వారికి నూతన చట్టాలు మరియు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ రమేష్, సీనియర్ న్యాయవాదులు సాయిబాబా, జనార్దన్ రెడ్డి, శివాజీ గణేష్, మని, పవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే న్యాయవాది పరిషద్ జిల్లా అధ్యక్షులు రామవరం భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. ప్రదీప్ కుమార్, కోశాధికారి బి. రవిప్రసాద్, సెక్రటరీలు శ్రీకాంత్, భాను, కళ్యాణి, నాగపూజతో పాటు పలువురు న్యాయవాదులు హాజరయ్యారు.

# చెత్తను ఆరుబయట వేయకండి

### చెత్తపై విద్యార్థులకు అవగాహన

జమ్మికుంట మార్చి 07 (ప్రజాతీర్పు)



జమ్మికుంట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15, 25 ఌ 26 వార్డులలో పారిశుధ్య కార్మికులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శానిటేషన్, డ్రైనేజ్ పనులు నిర్వహించారు. అనంతరం పలు వార్డులలోని పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను కమిషనర్ అయాజ్, విద్యార్థులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు వాడే పేపర్ కానీ, తినే ఆహార పదార్థాలు కానీ ఆరుబయట వేయరాదని, చెత్తను ఇష్టానుసారంగా ఆరుబయట వేయడం వల్ల దోమలు, ఈగలు వంటి వాలి అనారోగ్య భారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెత్తను బయట వేయకుండా నిల్వ చేసి వాహనానికి అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్ మాచర్ల రాజు, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు అధికారులు, సిబ్బంది, మెప్మా అర్పిలు పలువురు పాల్గొన్నారు.'




## వరంగల్ నగరంలో అగ్ని ప్రమాదానికి ఫర్నిచర్ షాప్ దగ్ధం

### ఈ అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం

ఉమ్మడి వరంగల్, మార్చి7( ప్రజా తీర్పు బ్యూరో):

వరంగల్ నగరంలోని జె పి ఎన్ రోడ్ లో దత్తాత్రేయ ఫర్నిచర్ షాప్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దుకాణంలోని ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా అగ్నికి దగ్ధమైనాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించింది. ప్రమాదం కారణంగా రోడ్డుకి ఇరువైపుల భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. వరంగల్ నగరంలో ప్రధాన వ్యాపార కేంద్ర స్థలం కావడంతో అనేక షాపుల యాజమాన్యాలు భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటనలో భారీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియవలసి ఉంది.



## ఆర్టీసీ ఆధ్వర్యంలో ఇంటి వద్దకే భద్రాది రామయ్య తలంబ్రాలు

ఉమ్మడి వరంగల్, మార్చి 6 (ప్రజా తీర్పు బ్యూరో):

భద్రాచలం శ్రీ రామ చంద్ర మూర్తి కోటి గోటి ముత్యాల తలంబ్రాలను ఇంటి వద్దకు అందించే కార్యక్రమాన్ని తెలంగాణ ఆర్టీసీ ఏర్పాటు చేసినట్లు వరంగల్ రీజనల్ మేనేజర్ ఉదయభాను తెలిపారు. తలంబ్రాల బుకింగ్ ఆప్షన్ పై క్లిక్ చేసి బుక్ చేసుకున్న వారికి రూపాయలు151 లకు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా సీతారాముల తలంబ్రాల పోస్టర్లను ఆవిష్కరించారు.



## పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించండి

### వెల్గటూర్ ఎమ్ఈఓ బోనగిరి ప్రభాకర్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 7 :

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వెల్గటూరు మండల విద్యాధికారి భువనగిరి ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులతో పాటు అనుభవజ్ఞులు, సుక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని ఆయన పేర్కొన్నారు. వెల్గటూర్ మండలం జగదేవ్ పేట ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం, వీడ్కోలు సమావేశం సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనశీ తో పాటు దుస్తులు, పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రవేట్ పాఠశాలలో వేలాది రూపాయలు వెచ్చించి ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకుండా ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ మేరకు తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను విధిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ స్వామి మాట్లాడుతూ పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు సైతం దృష్టిసారించాలని కోరారు. పిల్లలు చదువు విషయంలో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు సెల్ ఫోన్ లకు అలవాటు పడకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య సర్పంచ్ నల్ల తిరుపతి ఉప సర్పంచ్ కొర్రి గంగయ్య ఏఏపిసి చైర్మన్ కొత్తపల్లి సునీత మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరీష్ సిఆర్ పి వెంకటేష్ వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు ఆర్ రాధాకిషన్ ఎన్ సుజాత ఎండి ముజాహిద్ అలీ శ్రీధర్ రెడ్డి సిహెచ్ రాశీచందర్ బైరి శ్రీనివాస్ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిపి బిల్డింగ్, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే రోహిత్.

మెదక్, మార్చి 07 ( ప్రజా తీర్పు)



రామాయంపేట మండలం వెంకటాపూర్(ఆర్ ) గ్రామంలో నిర్మించనున్న అంగన్వాడీ భవనం, గ్రామ పంచాయతీ భవనం పనులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ, అంగన్వాడి సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి వాటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే రోహిత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సెయింట్ థామస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

- సెయింట్ థామస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.
- ఆకట్టుకున్న చిన్నారుల ఆట పాటలు.

**జమ్మికుంట మార్చి 07 (ప్రజాతీర్పు)**

సెయింట్ థామస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగం విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ఢ ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసెయింట్ థామస్ పాఠశాల ప్రారంభం నుండి చుట్టు పక్కల గ్రామాల పేద పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత స్థాయికి వెళ్ళేలా విద్యను అభ్యసించిన పాఠశాల అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను అందించారు. చిన్నారులు పట్టాలను అందుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, చింతల శ్రీనివాస్, పోల్నేనీ అజయ్ , కొలుగూరీ సురేష్ , మంద రాధ.రాజేష్, పోలు దివ్య బిక్షపతి, పోల్నేనీ శిల్పా వేణు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్ అట్లూరి మంజుల కు ఘన సన్మానం

**సూర్యాపేట, మార్చి 07 (ప్రజాతీర్పు)**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని 23వ వార్డులోని ఉత్తమ్ పద్మావతి నగర్ కు చెందిన మహిళలు మహిళా దినోత్సవం సందర్భంగా 23 వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల ఘనంగా సన్మానించారు. కాలనీ వాసులు ఆమెకు పూలమాలలు వేసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అట్లూరి మంజుల మాట్లాడుతూ మహిళా మణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 23వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తనపై ఆదరాభిమానాలు చూపిస్తున్న వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుక

**సూర్యాపేట, మార్చి 07 (ప్రజాతీర్పు)**



హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా జేసిబి యూనియన్ ఆధ్వర్యంలో షఫీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన తన్నీరు మల్లికార్జున్ ను పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 25వ వార్డు కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్, తదితరులను జెసిబి అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.




## జిన్నారం మున్సిపల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో అత్యున్న స్థాయికి ఎదగాలి

**పటాన్ చేరు, మార్చి 07 (ప్రజాతీర్పు)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు మరియు కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది సమావేశంలో మహిళల పట్ల సమాజంలో గౌరవం అన్ని రంగాల్లో రాణించాలని నాయకులు మాట్లాడి మహిళలను సన్మానించి వారిని గౌరవించడం జరిగింది కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్, మహిళ కౌన్సిలర్లు మహిళ ఉద్యోగులు మున్సిపల్ వర్కర్లు డ్వాక్రా మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

- ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఉమ్మడి వరంగల్, మార్చి 7 (ప్రజా తీర్పు బ్యూరో):**



పేదల సొంతింటి కల ఎన్విరామ ప్రభుత్వంలో నెరవేరుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకి చెందిన బిక్కినేని అఖిల – వెంకట్రావు నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి – రాజేందర్, కౌన్సిలర్స్ బెజ్జం పాపరావు, నునావత్ కమిలి – కీమా నాయక్, తిరుపెల్లి వాణి – కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు కట్కూరి స్వామి, సమ్మెట సుధీర్, అన్వర్, కొండేటి సాంబయ్య, మహిళ నాయకురాలు రజిత రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## గొల్లపెల్లిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన

### పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన కొప్పుల.

**జగిత్యాల రూరల్, మార్చి 07 (ప్రజాతీర్పు)**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించినారు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్. మండల కేంద్రంలో చెవుల మద్ది రాజయ్య, ఎనుగందుల మల్లేశం ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి , వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా, నష్టం వచ్చినా నా వంతుగా తప్పకుండా సహాయం చేస్తానని మాట ఇచ్చారు. వారి వెంట బి ఆర్ఎస్ పార్టీ గొల్లపెల్లి మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ నక్క శంకర్, వైసీపీ ఆవుల సత్యం, భోజనపు శ్రీనివాస్, వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో గర్భస్థ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలి

- రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందిస్తూ వారికి భరోసా ఇవ్వాలని
- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్ధిపేట జిల్లా మర్చి 7 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

చేర్యాల పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక ఆరోగ్య కేంద్రం లోపల అన్ని గదులు తనికి చేశారు. ఇప్పటివరకు ఎంత ఓపి చూశారని మెడికల్ ఆఫీసర్ ఆరా తీశారు. వైద్య పరికరాలు మందులు సమకూర్చుకుని రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయవేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓపి వార్డు మరియు గర్భస్థ మహిళల వార్డులలో మహిళలతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్యం ఎలా ఉంది డాక్టర్లు ఎలా చూస్తున్నారు అని అడగ్గా బాగానే ఉందని డాక్టర్లు నర్సులు బాగా రెస్పాండ్ అవుతున్నారని రోగులు కలెక్టర్ కి తెలిపారు. పట్టణ పరిధిలోని గ్రామాల్లోని గర్భస్థ మహిళల ఆరోగ్య స్థితి గతులను పర్యవేక్షణ చెయ్యాలని ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రికి ఒక్క మహిళ కూడా వెళ్లకుండా పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ మరియు ఏ ఎన్ ఎం లను ఆదేశించారు. అన్ని జిల్లా జనరల్ ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డాక్టర్ మరియు సిబ్బంది పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డిఎంఅండ్ఎచ్ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

## మనోధైర్యానికి మారుపేరు ‘ఉమాదేవి’

- ఒంటరి పోరాటంతో ముగ్గురు బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దిన ధీరవనిత.

**(వంశీకృష్ణ, ప్రజాతీర్పు హుజురాబాద్ రిపోర్టర్ ) మార్చి 07**



సమాజంలో స్త్రీ అబల కాదు సబల అని నిరూపించడానికి ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదు. మన కళ్ళ ముందే కష్టాల కడలిని ఈది, ఆత్మవిశ్వాసంతో విజయం సాధించిన మహిళలు ఎందరో ఉన్నారు. అటువంటి వారిలో ఒకరే రాచర్ల ఉమాదేవి. వైవాహిక జీవితంలో ఎదురైన ఒడిదుడుకులు, కన్నవారి అండ లేని ఒంటరితనం.. ఇవేవీ ఆమెను కుంగదీయలేదు. నిశ్చలమైన సంకల్పంతో ముగ్గురు బిడ్డలను ప్రయోజకులను చేసి, నేడు ఎందరో మహిళలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. సవాళ్లతో మొదలైన ప్రయాణం మంచిర్యాల జిల్లాకు చెందిన గడ్డం సాంబయ్య, సత్తెమ్మల కుమార్తె ఉమాదేవి. మారుమూల ప్రాంతమైన పెంచికల్పేట గ్రామం రాచర్ల వెంకటేశ్వర్లుతో వివాహం జరిగింది. ప్రారంభంలో వారిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వారి కష్టార్జితంతో మంచిర్యాలలో ఒక ఇంటిని కూడా కొనుగోలు చేశారు. అయితే, కాలక్రమేణా దంపతుల మధ్య తలెత్తిన చిన్నపాటి విభేదాలు పెద్దవై, వారి మధ్య దూరాన్ని పెంచాయి. ఫలితంగా ఇద్దరూ విడిపోవాల్సి వచ్చింది.

### బంధువుల దూరం.. బాధ్యతల భారం

భర్తతో విడిపోయిన సమయంలో పిల్లలు చాలా చిన్నవారు (సుమారు 12 ఏళ్ల లోపు). అదే సమయంలో ఆమెకు పుట్టింటి వారి నుంచి కూడా ఎటువంటి సహకారం అందలేదు. తల్లిదండ్రులు, తోబుట్టువులు అందరూ దూరమయ్యారు. ఒక పక్క చిన్న పిల్లలు, మరోపక్క సమాజం నుంచి ఎదురయ్యే సవాళ్లు.. వెరసి ఆమె జీవితం ఒక క్లిష్ట దశలో పడింది. కానీ ఉమాదేవి ఎవరి దగ్గరా చేయి చాచకూడదని నిర్ణయించుకున్నారు. చేతి కష్టమే ఆయుధంగా.. ముగ్గురు పిల్లల (ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు) బాధ్యతను తన భుజాలపై వేసుకున్న ఆమె, మంచిర్యాలలో ఉన్న తన పాత ఇంట్లోనే ఒక చిన్న ఫ్లోర్ మిల్ (పిండి గిరక) ప్రారంభించారు. ఆ గిరకతో వచ్చే తక్కువ ఆదాయంతోనే పొదుపుగా జీవిస్తూ పిల్లలకు నాణ్యమైన చదువును అందించారు. తన రెక్కల కష్టాన్ని నమ్ముకుని, పాత ఇల్లును తొలగించి, అదే స్థానంలో కొత్త ఇంటిని నిర్మించుకుని తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకున్నారు.

### బిడ్డల వివాహం.. ఉద్యోగాల సాధన

ఉమాదేవి కేవలం పిల్లలను పెంచడమే కాదు, వారిని సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టారు. కుమార్తెలిద్దరికీ ఘనంగా వివాహాలు జరిపించారు. కుమారుడిని ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం చేసేలా తీర్చిదిద్దారు. ఏ బంధువుల అండదండలు లేకపోయినా, ఒక తండ్రిగా, తల్లిగా తనే అన్నీ అయి ముగ్గురు బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారు. అంతేకాకుండా ఎవరైనా సహాయం కావాలంటే తనకు తోచిన సహాయం చేసేవారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తి

నిరాశలో ఉన్న ఎంతోమంది మహిళలకు ఉమాదేవి జీవితం ఒక పాఠం. కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోకుండా, తనను తాను నిరూపించుకున్న ఆమె నిజమైన ‘మహిళా శక్తి’. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇటువంటి ధీరవనితకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె ప్రయాణం మరిన్ని విజయాలను అందుకోవాలని కోరుకుందాం.

# పారిశుద్ధ్య మహిళ కార్మికులకు ఘన సన్మానం

- పారిశుద్ధ్య మహిళ కార్మికుల సేవలు విలువైనవి
- ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్

**(కవ్వాల సురేందర్ ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 07 :**



ఈరోజు ధర్మ టీచర్ యూనియన్ సిరిసిల్ల జిల్లా శాఖ వేములవాడ పట్టణంలో అంబేద్కర్ నగర్ లో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ సమాజంలోని మహిళా పారిశుధ్య కార్మికులు మన సమాజానికి గొప్ప సేవలు చేస్తున్నారు. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుకు గురైన ఆ మహిళ సేవలు సమాజంలో కనబడవు. పట్టణాల్లో చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, కాలువల పరిశుభ్రత, ఆసుపత్రులు లేదా కార్యాలయాల శుభ్రపరిచే పనులలో దళిత బహుజన మహిళలే పనిచేస్తున్నారు. ఈ దేశంలో మహిళల హక్కులు సాధికారత కోసం పూలే అంబేద్కర్ పోరాడారు. భారత రాజ్యాంగం ప్రతి మహిళకు గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ధైర్యాన్ని ఇచ్చింది. అయినప్పటికీ మహిళలు ఇంకా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆత్మగౌరవంతో జీవించాలని కోరారు. ధర్మ టీచర్ యూనియన్ కో కన్వీనర్ మల్యాల రామస్వామి గారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి సమాజం కోసం సేవ చేస్తున్నారు. వారిని ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వారి యొక్క సేవలను ప్రభుత్వం గుర్తించి వారు ఆత్మగౌరవంగా బ్రతకాలంటే వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారికి నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఎప్పటికప్పుడు తగిన మెడిసిన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంపతి రమేష్ , మల్యాల రామస్వామి, అక్కెనపల్లి కమలాకర్, బాలే రంజిత్ కుమార్, జింక శ్రీధర్, దికొండ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం

## రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి

**పటాన్ చేరు, మార్చి 07 (ప్రజాతీర్పు)**



జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బిహెచ్ఎల్ చౌరస్తా నుండి రుద్రారం గ్రామ శివారు వరకు చేపడుతున్న పనుల్లో భూములు, ఇల్లు, దుకాణ సముదాయాలు నష్టపోయే ప్రతి ఒక్కరికి సంపూర్ణ న్యాయం చేస్తామని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల పై శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం వార్డు కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో రెండు వైపులా 100 ఫీట్ల చొప్పున రహదారి నిర్మాణం చేపడుతున్నారని ఇదే విధానం రుద్రారంలో అమలు అయితే ప్రజలు విలువైన ఆస్తులు కోల్పోయే దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రహదారి విస్తరణలో రుద్రాయ పరిధిలో మొత్తం 78 ఆస్తులకు విగాథం కలుగుతోందని తెలిపారు.ప్రజల విజ్ఞప్తి మేరకు 50 లేదా 60 ఫీట్ల వరకే రహదారి విస్తరణ పనులు చేపట్టాలని ఆయన సూచించారు. దీంతో పాటు రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారంతో పాటు.. స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు పరిహారం అందించేందుకు కృషి చేస్తామని జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్ తెలిపారు. దీంతో పాటు ఆస్తులు కోల్పోతున్న బాధితులకు గ్రామంలో మరో చోట స్థలాలు కేటాయించేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని ఆర్డీవో పాండు తెలిపారు. ఈ అంశంలో గ్రామస్తులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ఎమ్మెల్యే జిఎంఆర్ భరోసా అందించారు. రహదారి విస్తరణల జాప్యం పైన ఎమ్మెల్యే ఆగ్రహం. జాతీయ రహదారి విస్తరణ పనులు ఆశించిన మేరకు జరగడం లేదని.. వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. స్థానిక అధికారుల సహకారం తీసుకోవడంతో పాటు.. ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పాండు, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత. జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్ డిఈ రామకృష్ణ, విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, తాసిల్దార్ హరిబాబు, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, ట్రాఫిక్ సీఐ లాలు నాయక్, రుద్రారం కౌన్సిలర్లు పాండు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మగువ లేనిదే మనుగడ లేదు

### జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

**సూర్యాపేట, మార్చి 07 (ప్రజాతీర్పు)**

మగువ లేకుండా జీవకోటికి మనుగడ లేదని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరప్పా మెహంజోదారో నాగరికతల సమయము నుండి స్త్రీలను పూజించడం ప్రారంభమైనదనీ ఆ కాలంలో స్త్రీకి పూజలు చేసినట్లుగా చరిత్ర చెబుతుందన్నారు.స్త్రీని గౌరవించడం ఆనాటి నుండే ప్రారంభమైందని అది నేటికీ కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఇటీవల 60 మంది జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపిక కాగా అందులో 40 మంది మహిళలే ఉండటం మహిళా జాతికి గర్వకారణం అన్నారు.తల్లిగా,చెల్లిగా,ఇల్లాలి గా అనేక రూపాలలో స్త్రీ అందిస్తున్న సేవలు ఆ భగవంతుడు మగవారికి ప్రసాదించిన వరము లా భావించాలన్నారు.మహిళలు ఇంకా అనేక రంగాలలో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మాట్లాడుతూ గృహిణిగా ఉద్యోగస్తురాలిగా రెండు రకాలుగా వ్యవహరిస్తూ సమాజంలో మహిళలు అనేక శ్రమకు గురవుతున్నారు.ఇంటి పనులు చక్కబెట్టడం,ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంలో రెండు స్థాయిలలో కూడా మహిళలు తమ సత్తాను చాటటం కేవలం మహిళకే సాధ్యమన్నారు.కుటుంబాన్ని పెంపొందించుకోవడం కోసం తన సంతాన శ్రేయస్సు కోసం మహిళ తన ఆరోగ్య శారీరక అనారోగ్యాలకు గురవుతున్నప్పటికీ కుటుంబ శ్రేయస్సును ఉద్యోగ బాధ్యతను మర్చిపోకుండా సమర్థంగా నిర్వహించడం మహిళలకు గర్వకారణం అన్నారు.ఈ సందర్భంగా మహిళా న్యాయమూర్తి ఆయేషా సరీన్,సిడిపిఓ తేజస్విని లకు న్యాయవాదులు,న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,ఎమ్మెస్ రాఘవరావు,ఉప్పల గోపాలకృష్ణమూర్తి,ఎంవి నరసింహారావు,నాగూర్ భాష,పెండెం సాయిరాం,షేక్ లతీఫ్,ఏ జి పి సురేష్ నాయక్,సిడిపిఓ తేజస్విని, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అనిత, అంగన్వాడీ టీచర్లు,పారాలీగల్ వాలంటీర్లు,పోలీస్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు

**మెదక్, మార్చి 07 ( ప్రజా తీర్పు ):**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ , ఎలక్షన్ సూపర్డెంట్ గఫర్ , ఎలక్షన్ సిబ్బందితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ ను కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు.

## తెలంగాణ ఆణిముత్యం - కౌడిపల్లి వైశాలి ముదిరాజ్

**మెదక్, మార్చి 07 ( ప్రజా తీర్పు):**



మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన ప్రతిభావంతురాలుకౌడిపల్లి వైశాలి ముదిరాజ్ కూచిపూడి నృత్యంలో తన ప్రతిభను చాటుతూ ఇటీవల ఇండియా గేట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, కుటుంబం ఆర్థిక సమస్యల్లో ఉన్నా కూడా తన లక్ష్యం ముందుకు సాగడంలో వైశాలి ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. త్వరలో మలేషియాలో జరగనున్న కూచిపూడి పోటీలలో కూడా పాల్గొని విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి మరియు తాను పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని వైశాలి ముదిరాజ్ ధీమా వ్యక్తం చేసింది. అలాగే తన కుటుంబం ఆర్థిక సమస్యల్లో ఉన్నందున మలేషియా పోటీలకు వెళ్లేందుకు ఆర్థిక సహాయం అందించాలని ఆమె మనస్ఫూర్తిగా కోరింది.



## యువతే దేశ భవిష్యత్తు: అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్, మార్చి07 ( ప్రజా తీర్పు ):**

దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతలోనే ఉందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్--2026 కార్యక్రమంలో భాగంగా "50 ఋతీం శీట జుఎవతీస్త్రవఅఓఎ -- ూవంంశీఅం టశీతీ ×అఎఋఆ ణవఎశీషతీఋఎఎ" అంశంపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. 1975లో అమలైన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టమని, ఆ కాలం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు అనేక పాఠాలు నేర్పిందన్నారు. యువత దేశ చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వాక్చాతుర్యం, చర్చా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సమాజ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించే అవకాశాన్ని ఇలాంటి కార్యక్రమాలు కల్పిస్తాయని అన్నారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి యువత చైతన్యంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అలాగే యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం

### 81 మందికి రక్త పరీక్షలు

**జగిత్యాల రూరల్, మార్చి 07 (ప్రజాతీర్పు )**

జగిత్యాల జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గొల్లప ల్లి గ్రామంలో పద్మ పని సొసైటీ ఆధ్వర్యంలో భారీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 81 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, అందులో 64 మంది మహిళలు, 17 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, సూపర్వైజర్ నరేందర్, సుదర్శన్, ఎల్టీ సురేష్ నాయక్, లింక్ వర్కర్లు సమీరా, రాణి తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

# సిబ్బందికి ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై అవగాహన

- పోలీసు విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు
- పరేడ్‌ను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్, మార్చి 07 ( ప్రజా తీర్పు):**



మెదక్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వారాంతపు పరేడ్‌లో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్ మహేందర్ పాల్గొని, పోలీసు సిబ్బంది అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి పోలీసు సిబ్బందికి క్రమశిక్షణ మరియు శారీరక దృఢత్వంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పరేడ్ నిర్వహించడం వల్ల క్రమశిక్షణ, సమయపాలనతో పాటు సిబ్బంది మధ్య సమన్వయం (కోఆర్డినేషన్) పెరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి మరియు సిబ్బంది తమ విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా అధికారులు మరియు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం గురించి పోలీసు సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు "సురక్షితంగా చేరుకోండి (ూతీతీఅజవ ూశ్రీఅజవ)" కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల అమలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు చెప్పారు.అలాగే ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు "పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు నో" కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో నిర్వహించబడుతుందని జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, రంగా నాథ్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ శైలందర్, ఎసై మల్లికార్జున్, ఆర్ఎసై లు సుభాష్, మహిపాల్, భవాని కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రత,

- పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ పక్కాగా చేపట్టాలి

**మెదక్, మార్చి 07 (ప్రజా తీర్పు) :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్లు రెవిన్యూ సిబ్బందితో కలిసి కార్యాలయ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజులో భాగంగా కలెక్టరేట్ లో నిర్వహించిన పరిశుభ్రత ఫైళ్ళ క్రియారెన్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, వేగంగా పూర్తి చేయాలని హితవు పలికారు.మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెక్షన్ సూపర్ ఇండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020